



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 11 | సంచిక : 313 | పేజీలు : 8+8 | ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి | శుక్రవారం 18 జూలై 2025

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda


# లోకేశ్‌తో డిన్నర్ మీటింగ్ ఎందుకు కేటీఆర్?

● అర్ధరాత్రి సమయంలో మూడు సార్లు కలిసిండు? ● చీకట్లో కలవాల్సిన అవసరం ఏమొచ్చింది? ● కేటీఆర్ చిట్టా నా దగ్గరుంది

- కేటీఆర్ చుట్టూ ఉన్నోళ్లు డ్రగ్స్ తీసుకుంటరు
- ఆయన ఫ్రెండ్ కేదార్ డ్రగ్స్ తీసుకొనే దుబాయ్ లో సూసైడ్ చేసుకున్నడు
- కేసీఆర్ ఫ్యామిలీలో గొడవలున్నయ్
- కవితకు ఆమె ఇంట్లోనే విలువ లేదు
- విలన్లకు క్లైమాక్స్ లోనే శిక్షలు పడతాయ్
- కేసీఆర్ నాకు శత్రువు కాదు రాజకీయ ప్రత్యర్థి
- అసెంబ్లీకి వచ్చి సలహాలు ఇవ్వమంటున్నా
- ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ చిట్ చాట్



**హైదరాబాద్ పెన్ పవర్:**ఏపీ మంత్రి లోకేశ్ ను మాజీ మంత్రి కేటీఆర్ రహస్యంగా మూడు సార్లు కలవాల్సిన అవసరం ఏమొచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అర్ధరాత్రి సమయంలో మూడు సార్లు కలిశారని అన్నారు. చీకట్లో కలవాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. కేటీఆర్ గంజాయి బ్యాచ్ అని, ఆయన చుట్టూ ఉన్నోళ్లంతా డ్రగ్స్ తీసుకుంటారని ఆరోపించారు. ఆయన ఫ్రెండ్ దర్శకుడు కేదార్ డ్రగ్స్ తీసుకొనే దుబాయ్ లో సూసైడ్ చేసుకున్నారని గుర్తు చేశారు. ఇందుకు సంబంధించిన ఫోరెన్సిక్ రిపోర్టును తెప్పించామని అన్నారు. డ్రగ్స్ తీసుకునే వారితో తానేం మాట్లాడుతానని అన్నారు. కేటీఆర్ చిట్టా మొత్తం తన వద్ద ఉందని సీఎం చెప్పారు. వైట్ చాలెంజ్ విసిరితే పారిపోయింది కేటీఆర్ కాదా? అని ప్రశ్నించారు. డ్రగ్స్ పై మాట్లాడకుండా కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారని అన్నారు. ఇవాళ ఢిల్లీలో ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు. వాళ్లలా తాము ఫోన్ ట్యాపింగ్ చేయడం లేదని చెప్పారు. రాష్ట్ర సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీకి కాకుండా ఫాంహౌస్ కు వెళ్లాలా? అని ప్రశ్నించారు. కేసీఆర్ ను కాపాడేందుకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తాపత్రయ పడుతున్నారని అన్నారు.

**ఈడీ అరెస్టు చేయదా ?**

గొర్రెలు, ఫార్ములా ఈ రేస్ కేసు, జీహెచ్ఎంసీ ఆఫీసర్ శివ బాలకృష్ణ కేసులోకి ఎంటరైన ఈడీ ఎందుకు అరెస్టు చేయడం లేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఈడీ జోక్యం చేసుకున్నప్పుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆ శాఖకు సంబంధించిన మంత్రిని కలిసి ఎందుకు ఫాలో అప్ చేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు పారదర్శకంగా పనిచేస్తున్నాయని అన్నారు. దేనికైనా సమయం రావాలని, పోరాటం తన చివరి అస్త్రమని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని హైకోర్టు పరిశీలిస్తోందని సీఎం చెప్పారు.

## ఆర్డినెన్స్, చట్టం వేరు..

42% బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నామని సీఎం చెప్పారు. గవర్నర్ కి పంపించిన ఆర్డినెన్స్ , రాష్ట్రపతి దగ్గరికి వచ్చిన చట్టం రెండు వేర్వేరని చెప్పారు. బీఆర్ఎస్ పదేండ్లలో సాధించలేనిది తాము సాధించామని చెప్పారు. కేసీఆర్ 2018లో బీసీ రిజర్వేషన్లను 23 శాతానికి కుదించారని చెప్పారు. రిజర్వేషన్లు 50% మించేది లేదంటూ చట్టం చేశారని అన్నారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వడం లేదని అన్నారు. తెలంగాణ బీజేపీ నేతలకు దమ్మంటే గుజరాత్, యూపీ, మహారాష్ట్ర రాష్ట్రాలలో అమలవుతున్న ముస్లిం రిజర్వేషన్లను తీసేయాలని అన్నారు. బీసీలకు 42% సీట్లిచ్చి సెప్టెంబర్ 30 లోగా సంస్థలు ఎన్నికలు పూర్తిచేస్తామని చెప్పారు.

# నాపై ఒక్క డ్రగ్స్ కేసైనా ఉందా.. రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

- తనకు డ్రగ్స్ కేసులతో సంబంధాలు ఉన్నట్లు ఆధారాలు ఉన్నాయా అని ప్రశ్న
- ఆధారాలు ఉంటే బయటపెట్టాలని డిమాండ్
- అసత్య ఆరోపణలు చేసిన రేవంత్ రెడ్డిని కోర్టుకు లాగుతానని హెచ్చరిక



**హైదరాబాద్ పెన్ పవర్:** “నాపై ఏదైనా డ్రగ్స్ కేసు నమోదై ఉందా? అలాంటి కేసులతో నాకు సంబంధాలు ఉన్నట్లు ఆధారాలు ఉన్నాయా? అలాంటివి ఏమైనా ఉంటే దమ్ముంటే బయటపెట్టు” అంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. నేరుగా తన ముందు నిలబడే ధైర్యం లేక చిట్‌చాట్లు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో చిట్‌చాట్ పేరుతో తనపై అసత్య ఆరోపణలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తిత్వ హననానికి పాల్పడటం రేవంత్ రెడ్డికి ఇది కొత్తేమీ కాదని విమర్శించారు. తనపై అసత్య ఆరోపణలు చేసిన రేవంత్ రెడ్డిని కోర్టుకు లాగుతానని హెచ్చరించారు. తప్పుడు ఆరోపణలకు మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. క్షమాపణలు చెప్పకుంటే పర్యవసనాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

## హెచ్‌సీఏలో అక్రమాల వెనుక బీఆర్ఎస్ నేతలు ఉన్నారు..

- హెచ్‌సీఏలో అక్రమాలు.. కేటీఆర్, కవితలపై తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సంచలన ఆరోపణలు
- ఈ మేరకు సీఐడీ డీజీ చారుసిన్హాకు ఫిర్యాదు
- హెచ్‌సీఏ అక్రమాల్లో మరికొందరి పాత్ర ఉందని ఫిర్యాదులో పేర్కొన్న టీసీఏ




**హైదరాబాద్ పెన్ పవర్:**మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసీఏ) సంచలన ఆరోపణలు చేసింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)లో అక్రమాల వెనుక వీరి హస్తముందని ఆరోపించింది. ఈ మేరకు సీఐడీ డీజీ చారుసిన్హాకు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారా యణ, కార్యదర్శి గురువారెడ్డి ఫిర్యాదు చేశారు. హెచ్‌సీఏ అక్రమాల్లో మరికొందరి పాత్ర ఉంద ని వారు ఈ ఫిర్యాదులో పేర్కొన్నారు.

వివరాలు 2లో..

## ప్రియాంక గాంధీ భర్తపై ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ



- షికోపూర్ భూముల వ్యవహారంలో ఛార్జిషీట్ దాఖలు
- ఈ కేసులో పలుమార్లు విచారణకు పిలిచిన ఈడీ
- మనీలాండరింగ్ ఆరోపణల కేసులో ఛార్జిషీట్

**హైదరాబాద్ పెన్ పవర్:**షికోపూర్ భూముల వ్యవహారానికి సంబం ధించిన కేసులో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రాపై ఈడీ ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఈ కేసుకు సంబంధించి ఆయనను పలుమార్లు ఈడీ విచారణకు పిలిచి ప్రశ్నించింది. ఈడీ తెలిపిన వివరాల ప్రకారం, వాద్రాకు చెందిన

వివరాలు 2లో..

## యోగి ఆదిత్యనాథ్ హయాంలో 15 వేల ఎన్‌కౌంటర్లు, 238 మంది నేరస్థుల హతం



- సుమారు 30 వేల మందికి పైగా నిందితులను అరెస్టు చేసినట్లు వెల్లడి
- ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నేరస్థులపై ఉక్కుపాదం మోపుతున్నామని వెల్లడి
- మీరట్ జోన్‌లో అత్యధిక ఎన్‌కౌంటర్లు జరిగినట్లు వెల్లడి

**పెన్ పవర్ డెస్క్:**ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పాలనలో రాష్ట్రంలో 15 వేల ఎన్‌కౌంటర్ కేసులు నమోద య్యాయని ఉత్తరప్రదేశ్ పోలీసు అధికారులు తెలిపారు. యోగి ఆదిత్యనాథ్ 2017లో ముఖ్యమంత్రిగా

వివరాలు 2లో..

## రేవంత్ రెడ్డి బలమైన, విజనరీ నాయకుడు

- సీఎంగా రేవంత్ పేరును ప్రకటించినప్పుడు అందరం కలిసి పని చేయాలని నిర్ణయించామన్న శ్రీధర్ బాబు
- ప్రజలకు ఏదో ఒకటి చేయాలనే తపన ఉన్న నేత రేవంత్ అని కితాబు
- సీఎం కావాలని ఎన్నో ఏళ్లుగా రేవంత్ కోరుకున్నారని వెల్లడి

వివరాలు 2లో..



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డిని పార్టీ హైకమాండ్ నిర్ణయించినప్పుడు జరిగిన పరిణామాలపై మంత్రి శ్రీధర్ బాబు ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన అభిప్రాయాలను పంచుకున్నారు. రేవంత్ పేరును హైకమాండ్ నిర్ణయించినప్పుడు అందరం కలిసి పని చేయాలని, ఆ నాయకుడికి అన్ని విధాలా సహాయ సహకారాలను అందించాలని ఆలోచించామని చెప్పారు. పార్టీ అధిష్ఠానం నిర్ణయాల మేరకే తామంతా నడుస్తామని అన్నారు. రేవంత్ రెడ్డి మంచి నాయకుడని, ప్రజలకు ఏదో ఒకటి చేయాలనే తపనతో

## బీఆర్ఎస్ నేతలు నా దారికి రావాల్సిందే.. బనకచర్ల వల్ల ఏపీకి లాభం లేదు

- తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు స్పందించలేదన్న కవిత
- గోదావరి జలాలను ఏపీకి రేవంత్, ఉత్తమ్ అప్పజెప్పి వచ్చారని మండిపాటు
- బనకచర్లను తక్షణమే ఆపకపోతే న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరిక



**హైదరాబాద్ పెన్ పవర్:**తీన్మార్ మల్లన్న తనపై చేసిన వ్యా ఖ్యలపై బీఆర్ఎస్ నేతలు స్పందిం చలేదని ఆ పార్టీ ఎమ్మెల్సీ, తెలం గాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. అది వారి విజ్ఞతకే వదిలే స్తున్నానని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు తన దారికి

వివరాలు 2లో..

## బనకచర్ల బాగోతం... రేడియో బయటపెట్టింది

- సీఎం అడ్డంగా దొరికిండు
- రేవంత్ ఓ గజినీ.. ఆయన చుట్టూ గార్బేజ్ బ్యాచ్
- చిట్ చాట్ లో మాజీ మంత్రి హరీశ్ రావు



**హైదరాబాద్ పెన్ పవర్:**బనక చర్ల బాగో తాన్ని ప్రసార భారతి బయట పెట్టిందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఇవాళ ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు. బనకచర్ల చీకటి ఒప్పందాన్ని నిన్న ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడిస్తే, ఆల్ ఇండియా రేడియో బట్టబయలు చేసిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి

వివరాలు 2లో..

## హైకోర్టులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఊరట




- గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును కొట్టేసిన హైకోర్టు
- సొసైటీ స్థలాన్ని ఆక్రమించుకునే ప్రయత్నం చేశారని కేసు
- కేసును కొట్టివేయాలంటూ 2020లో రేవంత్ రెడ్డి పిటిషన్

**హైదరాబాద్ పెన్ పవర్:**ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి పోలీసు స్టేషన్‌లో ఆయనపై నమోదైన కేసును ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. సొసైటీ స్థలాన్ని ఆక్రమించుకోవడానికి ప్రయత్నించా రంటూ రేవంత్ రెడ్డి, ఆయన సోదరుడు కొండల్ రెడ్డి, లక్ష్మయ్యపై 2016లో అట్రాసిటీ కేసు నమోదైంది. ఈ కేసును కొట్టివేయాలంటూ

వివరాలు 2లో..

## కేసీఆర్ కుటుంబంపై కోర్టులకు వెళతాం



- బీఆర్ఎస్ పోవడం వల్లే ఫోన్ ట్యాపింగ్ బయటపడిందన్న తీన్మార్ మల్లన్న
- ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడిన ప్రతి ఒక్కరినీ శిక్షించాలని డిమాండ్
- తన వద్ద ఉన్న ఆధారాలను సిట్ అధికారులకు అందించానని వెల్లడి

వివరాలు 2లో..

## ఫోన్ ట్యాపింగ్... బండి సంజయ్‌కి సిట్ నుంచి పిలుపు




**హైదరాబాద్ పెన్ పవర్::**ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కు సిట్ (ప్రత్యేక దర్యాప్తు బృందం) నుంచి పిలుపు వచ్చింది. ఈ నెల 24న ఫోన్ ట్యాపింగ్ కేసులో వాంగ్మూలం ఇవ్వాలని సమాచారం అందించింది. స్టేట్‌మెంట్ ఇవ్వడానికి హైదరాబాద్‌లోని లేక్ వ్యూ అతిథి గృహానికి రావాలని సూచించింది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో వివిధ పార్టీలకు చెందిన ఫోన్లను గత ప్రభుత్వం ట్యాపింగ్ చేసిందనే ఆరోపణలు ఉన్నాయి. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన ముఖ్య నేతల ఫోన్లను ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలు రావడంతో సిట్ పలువురు నేతలను పిలిచి వాంగ్మూలం తీసుకుంటోంది.

- ఈ నెల 24న వాంగ్మూలం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన అధికారులు
- లేక్ వ్యూ అతిథి గృహంలో స్టేట్‌మెంట్ ఇవ్వాలని పేర్కొన్న సిట్
- ఫోన్ ట్యాపింగ్ కేసులో నేతల వాంగ్మూలం తీసుకుంటున్న సిట్

## ఎడిటర్ వ్యూ

### మాటల్లేవు.. మాట్లాడుకోడాల్లేవ్..

# వేటు వేయడమే

వైసీపీ అధినేత వైఎస్ జగన్ తీసుకునే నిర్ణయాలతో పార్టీ సీనియర్లకు కూడా దడ పుట్టించేలా ఉన్నాయి. జగన్ పార్టీకి ఉపయోగపడని నేతలతో పాటు వ్యతిరేకించే నేతలను కూడా వదిలపెట్టబోనని ఇటీవల కాలంలో హెచ్చరికలు జారీ చేస్తుండటంతో పాటు చర్యలు కూడా తీసుకుంటుండటం పార్టీలో చర్చనీయాంశంగా మారింది. ఇంకా నాలుగేళ్లు ఎన్నికలకు సమయం ఉందని భావించిన అనేక మంది నేతలు తమ వ్యాపారాలను చూసుకుంటూ కాలం గడుపుతున్నారు. కార్యకర్తలను పట్టించుకోవడం లేదు. కొందరు నియోజకవర్గాలకు కూడా దూరంగానే ఉంటున్నారు. వారందరికీ ఇప్పుడు జగన్ తీసుకుంటున్న నిర్ణయాలతో పార్టీ సీనియర్ నేతల్లో కూడా భయం మొదలయింది.

**నమ్మకమైన వారిని కూడా...**

టెక్కలి ఇన్ ఛార్జ్, వైసీపీ నుంచి ఎమ్మెల్సీగా ఉన్న దువ్వాడ శ్రీనివాస్ ను పార్టీ నుంచి జగన్ సస్పెండ్ చేశారు. అయితే దువ్వాడ శ్రీనివాస్ యాక్టివ్ గా రాజకీయాల్లో ఉన్నప్పటికీ ఆయన వ్యక్తిగత జీవితంలో తీసుకున్న నిర్ణయంతో ఆయనను పార్టీ నుంచి పక్కకు తప్పించారు. దువ్వాడ శ్రీనివాస్ జగన్ వీర భక్తుడు. జగన్ అంటే ఒకరకంగా ప్రాణం. అందుకే అధికారంలోకి రాగానే దువ్వాడ శ్రీనివాస్ కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడమే కాకుండా మొన్నటి ఎన్నికల్లో టెక్కలి టిక్కెట్ కూడా ఇచ్చారు. అయితే కూటమి ప్రభంజనంలో ఓటమి పాలయ్యారు. దువ్వాడ శ్రీనివాస్ కుటుంబంలో తలెత్తిన పరిణామాల నేపథ్యంలో ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు ప్రకటించారు.

**సీనియర్ నేతలను సస్పెండ్ చేసి...**

ఇక తాజాగా శ్రీసత్యసాయి జిల్లాలో వైసీపీ నుంచి సీనియర్ నేతలను సస్పెండ్ చేస్తూ తీసుకున్న నిర్ణయం కూడా సంచలనంగా మారింది. హిందూపురం నియోజకవర్గంలో టీడీపీ బలంగా ఉంది. అక్కడ వైసీపీ నేతలు నవీన్ నిశ్చల్ , వేణుగోపాల్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. హిందూపురం వైసీపీ సీనియర్ నేతలు నవీన్ నిశ్చల్, కొండూరు వేణుగోపాల్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తున్నారన్న ఫిర్యాదులపై పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్లు పేర్కొంది. సీనియర్ నేతల సస్పెన్షన్ జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. నిజానికి ఇద్దరినీ పిలిచి జగన్ మాట్లాడవచ్చు. కానీ అలాంటిదేమీ లేకుండానే మాటల్లేవు.. మాట్లాడుకోడాల్లేవ్.. అన్న రీతిలో సస్పెన్షన్ వేటు వేయడం జిల్లాలోనే కాదు రాష్ట్రంలోని వైసీపీలోనూ హాట్ టాపిక్ గా మారింది.

**అధికార పార్టీ నేతలతో కలిసి...**

పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే ఊరుకునేది లేదన్న హెచ్చరికలను జగన్ జారీ చేసినట్లయింది. అనేక జిల్లాల్లో వైసీపీ నేతలు అధికార టీడీపీ, జనసేన నేతల్తో కలసిపోయి తమ వ్యాపారాలను నిర్వహించుకుంటూ పార్టీ కార్యక్రమాలను పక్కన పెడుతున్నారని తెలిసింది. రాయలసీమలోనే కాకుండా కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర జిల్లాల్లో సయితం వైసీపీ నేతలు అధికార పార్టీ నేతలతో కలసి పోయి పార్టీ పిలుపు నిచ్చిన కార్యక్రమాలను చేయడం లేదన్న నివేదికలు అందుతుండటంతో ఇక స్ట్రేయర్ చేస్తే పార్టీకి ఇబ్బంది కలుగుతుందని భావించిన జగన్ యాక్షన్ కు దిగినట్లు తెలిసింది. అందులో భాగంగానే ఇకపై పార్టీ కోసం పనిచేయని వారిని, పార్టీ లైన్ కు వ్యతిరేకంగా పనిచేసిన వారిని తొలగించాలని జగన్ తీసుకున్న నిర్ణయం సంచలనమే కదా? ఇంకా ఎవరిపై వేటు పడుతుందోనన్న టెన్షన్ వైసీపీ నేతల్లో నెలకొంది.

# కేసీఆర్ కుటుంబంపై కోర్టులకు వెళతాం

బీఆర్ఎస్ ప్రభుత్వం పోవడం వల్లే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం బయటపడిందని... లేకపోతే ఆ అరాచకం ఇప్పటికీ కొనసాగేదని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. కేసీఆర్ తో పాటు ఈ దారుణానికి పాల్పడిన ప్రతి ఒక్కరినీ శిక్షించాలని డిమాండ్ చేశారు. సిట్ పిలుపుతో తీన్మార్ మల్లన్న ఈరోజు విచారణకు హాజరయ్యారు. విచారణ సందర్భంగా మల్లన్న స్టేట్మెంట్ ను సిట్ అధికారులు నమోదు చేసుకున్నారు. విచారణ అనంతరం మీడియాతో తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం తనతో పాటు పలువురి ఫోన్లను ట్యాప్ చేసిందని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కు సంబంధించి తన వద్ద ఉన్న ఆధారాలను అధికారులకు అందించానని... తన వద్ద మరికొంత సమాచారం ఉందని, అది త్వరలోనే అధికారులకు పంపిస్తానని చెప్పారు. అవసరమైతే మరోసారి పిలుస్తామని అధికారులు చెప్పారని తెలిపారు. వ్యక్తిగత హక్కులను హరించిన కేసీఆర్ కుటుంబంపై, అప్పటి అధికారులపై చర్యల కోసం కోర్టులను ఆశ్రయిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ కూడా ఫోన్ ట్యాపింగ్ బాధితుడేనని... ఈ ప్రభుత్వంలో అలాంటి దుర్మార్గాలు జరగవనే సంకేతాలను ప్రజలకు ముఖ్యమంత్రి ఇవ్వాలన్నారు. ఈ కేసులో సిట్ ఏ మేరకు న్యాయం చేయగలదో చూస్తామన్నారు.

# లోకేశ్‌తో డిన్నర్ మీటింగ్ ఎందుకు కేటీఆర్?

- మొదటి పేజీ తరువాయి

కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు కేసులపై విచారణ కొనసాగుతోందని చెప్పారు. ఏ సినిమాలోనైనా విలన్లే చివర్లో శిక్షించబడతారని చెప్పారు. ఇక్కడా అదే జరగబోతోందని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే బీజేపీ బీఆర్ఎస్ పార్టీని కాపాడే ప్రయత్నం చేస్తోందని అన్నారు. పాలన అంటే ఫాంహౌస్ లో కూర్చోవడం కాదని, కేసీఆర్ ప్రతిపక్ష నేతగా తన పాత్ర పోషించడం లేదని, ఆయన వచ్చి సలహాలు ఇవ్వాలని కోరుతున్నామని అన్నారు.

**మీటింగ్‌కు వెళ్లకుంటే వాదన వినిపించేదెవరు ?**

జలశక్తి మంత్రిత్వ శాఖ నిర్వహించిన మీటింగ్ కు తాను హాజరు కాని పక్షంలో తెలంగాణ వాదన ఎవరు వినిపిస్తారని సీఎం ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను రాష్ట్ర సమస్యలపై పిలిస్తే ఎందుకు వెళ్లొద్దన్నారు. తనను జై తెలంగాణ అనడం లేదని ఏడ్చేవాళ్ళు పార్టీ పేరులో తెలంగాణను ఎందుకు తొలగించుకున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ చనిపోయి బీజేపీని బతికించిందని చెప్పారు.

**ఎవడబ్బసొమ్మని ఒప్పుకుంద్రు**

బీఆర్ఎస్ హయాంలో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశాల్లో కృష్ణా జలాలు 299 టీఎంసీలు చాలని సంతకాలు పెట్టిందే హరీశ్ రావని, అప్పుడు

ఎవడబ్బ సొమ్మని ఒప్పుకున్నారని సీఎం ప్రశ్నించారు. తెలంగాణకు చేయాల్సిన నష్టమంతా చేసింది కేసీఆరేనని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రతో పనిచేస్తామని సీఎం అన్నారు. కేసీఆర్ గౌరవానికి భంగం కలగకుండా చూసుకునే బాధ్యత తనదని, ఆయన అసెంబ్లీకి వచ్చి సలహాలు ఇవ్వాలని సీఎం కోరారు.

# అందరూ వద్దంటున్న ఆ లింక్ ప్రాజెక్టుపై చంద్రబాబుకు అంత ప్రేమెందుకో!

:బనకచర్ల ప్రాజెక్టు అంశంలో ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సీఎం చంద్రబాబుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అంద`రూ వద్దంటున్న పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై చంద్రబాబుకు అంత ప్రేమెందుకో ప్రజలకు అర్థం కావట్లేదంటూ సోషల్ మీడి యాలో స్పందించారు. ఆ ప్రతిపాదన పనికి రాదని రాయలసీమ ప్రొఫెసర్లు చెబుతున్నారు... రూ.లక్ష కోట్లకు పైగా ఖర్చు తప్ప ప్రయోజనం లేదని ఇంజినీర్లు మొత్తుకుంటున్నారు... కాంట్రాక్టర్ కు తప్ప ఏపీకి ఏమాత్రం ఉపయోగపడని గుదిబండ ప్రాజెక్టు కోసం రాష్ట్రాన్ని, పాలనను గాలికి వదిలేసిన చంద్రబాబు, ఢిల్లీ చుట్టూ అంత ఆత్రంగా ఎందుకు తిరుగుతున్నట్టు అని షర్మిల ప్రశ్నించారు.

"బనకచర్ల లింక్ ప్రతిపాదన పోలవరం అసలు ప్రాజెక్టుకే ఎసరుపెడుతుందని పోలవరం ప్రాజెక్టు అథారిటీ చెబుతున్నా చంద్రబాబు గారికి ఎందుకు అర్థం కావడం లేదు? మీ సొంత ప్రయోజనాల కోసం ఏకంగా పోలవరాన్నే ముంచేద్దామని ప్లాన్ చేస్తున్నారా? అందుకే ఎత్తు తగ్గించారా? ఏ నీళ్ల కోసం బనకచర్ల లింక్ ప్రతిపాదన చేశారని గోదావరి అథారిటీ అడిగిన దానికి మీ సమాధానం ఎక్కడ? రాయలసీమకు హక్కుగా రావాల్సిన కృష్ణా, తుంగభద్ర నీళ్ల గురించి ఆలోచన చేయకుండా, ముక్కు ఎక్కడంటే తలచుట్టూ తిప్పినట్లుగా గోదావరి నుంచి తెస్తామనడం ఎవరిని మోసం చేయడానికి? 2014 నాటికి మహానేత వైఎస్సార్ ప్రారంభించిన జలయజ్ఞం పెండింగ్ ప్రాజెక్టులు దాదాపు 39కి పైనే. ఈ 10 ఏళ్లలో టీడీపీ, వైసీపీ ప్రభుత్వాలు తట్టెడు మట్టి కూడా తియ్యలేదనేది కళ్ళకు కట్టిన వాస్తవం. పెండింగ్ ప్రాజెక్టులకు సుమారు రూ.40 వేల కోట్లు వెచ్చిస్తే 50 లక్షల ఎకరాలకు అదనంగా సాగునీరు, కోటి మంది జనాభాకు తాగునీరు అందుతుందని తెలిసినా... ఇప్పటి కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడం బాధాకరం. పోలవరంతో సహా జలయజ్ఞం ప్రాజెక్టులు పూర్తి చేస్తే బనకచర్ల అవసరం లేదని తెలిసి చంద్రబాబు గారు అనుమతుల కోసం ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడుతున్నారంటే ఇది అవినీతికి వ్యూహం కాకపోతే మరేమిటి? ఇక బీజేపీ దత్తపుత్రుడు జగన్ మోహన్ రెడ్డి గారు పోలవరం గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది. వైఎస్సార్ కొడుకై ఉండి 5 ఏళ్లలో పోలవరంలో తట్టెడు మట్టి తీశారా? మహానేత ఆశయ సాధకుడే అయితే పోలవరంపై ఎందుకు నిర్లక్ష్యం చేశారు? 2022లో పోలవరం నీటి నిల్వ సామర్థ్యం 41.15 మీటర్ల కుదించిన పాపం ఆనాటి మీ ప్రభుత్వంది కాదా? అంచనా వ్యయం రూ.55 వేల కోట్ల నుంచి రూ.37 వేల కోట్లకు తగ్గిస్తుంటే వేడుక చూసింది మీరు కాదా? ప్రాజెక్ట్ ఎత్తు కుదింపు పాపం ముమ్మాటికి జగన్ గారిదే. బీజేపీకి అమ్ముడుపోయి మోదీ కోసం పోలవరం ప్రయోజనాలను తాకట్టు పెట్టి... ఇప్పుడు ఎత్తు పెంచాలని మాట్లాడుతున్న మాటలు బీద ఏడుపులు తప్ప మరోటి కాదు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. చివరి రాష్ట్రంగా మిగులు జలాలను వాడుకోవడం రాష్ట్ర హక్కు... ఈ విషయంలో ఎటువంటి అభ్యంతరాలు లేవు. కానీ పెండింగ్ ప్రాజెక్టులకు పక్కన పెట్టి, మీ స్వార్థ ప్రయోజనాల కోసం అర్థం పర్థం లేని ప్రాజెక్టులు కడతాం అంటే చూస్తూ ఊరుకొనేది లేదు. వెంటనే బనకచర్ల ప్రయత్నాలు ఆపండి. ముందు పోలవరం సంగతి తేల్చండి. పాత డీపీఆర్ ప్రకారమే పోలవరాన్ని 45.7 మీటర్ల ఎత్తులో నిర్మాణం జరిగేలా చూడండి. పెండింగ్ లో ఉన్న జలయజ్ఞం ప్రాజెక్టులకు వెంటనే నిధులు కేటాయించి పూర్తి చేయండి" అంటూ షర్మిల స్పష్టం చేశారు.

# యోగి ఆదిత్యనాథ్ హయాంలో 15 వేల ఎన్‌కౌంటర్లు, 238 మంది నేరస్థుల హతం

- మొదటి పేజీ తరువాయి

బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ఇప్పటి వరకు ఈ ఎన్‌కౌంటర్లు జరిగాయని, కీలక ఆపరేషన్‌లలో 238 మంది మరణించారని డీజీపీ రాజీవ్ కృష్ణ వెల్లడించారు. దాదాపు 30 వేల మందికి పైగా నిందితులను అరెస్టు చేశామని, పోలీసులపై దాడికి ప్రయత్నించిన ఘటనల్లో 9 వేల మందికి కాలికి గాయాలయ్యాయని ఆయన పేర్కొన్నారు. పరారీలో ఉన్నవారు, తరుచూ నేరాలకు పాల్పడే వారి కోసం చేపట్టిన ఆపరేషన్‌లలో 238 మంది మరణించారని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నేరస్థులపై ఉక్కుపాదం మోపుతున్నామని ఆయన స్పష్టం చేశారు. గడిచిన ఎనిమిదేళ్లలో 14,973 ఆపరేషన్లు చేపట్టి 30,694 మంది నేరస్థులను అరెస్టు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఇందులో పోలీసులపై దాడులకు పాల్పడిన 9,467 మందికి కాలికి గాయాలయ్యాయని తెలిపారు. మీరట్ జోన్‌లో అత్యధిక ఎన్‌కౌంటర్లు జరిగాయని డీజీపీ తెలిపారు. ఆ తర్వాత ఆగ్రా, బరేలీ, వారణాసిలలో నేరస్థులను అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. నేర నిర్మూలనే లక్ష్యంగా పని చేస్తున్నామని ఆయన అన్నారు.

# విడాకుల వార్తలపై ఒబామా ఏమన్నారంటే...!

అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా మరియు ఆయన భార్య మిషెల్ ఒబామా తమ విడాకుల గురించి వస్తున్న పుకార్లను హాస్యాస్పదంగా తిప్పికొట్టారు. ఇటీవల జరిగిన ఒక బహిరంగ కార్యక్రమంలో మిషెల్, తన భర్తతో సరదాగా మాట్లాడుతూ, "నేను అతన్ని తిరిగి స్వీకరించాను" అని చెప్పగా, బరాక్ నవ్వుతూ, "ఆమె నన్ను వదిలేస్తుందని అనుకున్నాను, కానీ ఆమె నన్ను తిరిగి ఇంటికి తీసుకొచ్చింది" అని సమాధానమిచ్చారు. ఈ సంభాషణ వారి మధ్య ఉన్న బలమైన బంధాన్ని, వారి సరదా వైఖరిని ప్రతిబింబిస్తోంది. గత కొన్ని సంవత్సరాలుగా వీరి వివాహ జీవితం గురించి అనేక పుకార్లు చక్కర్లు కొడుతున్నాయి. అయినప్పటికీ ఈ జంట తమ సంబంధం గట్టిగా, స్థిరంగా ఉందని ఈ సందర్భంలో స్పష్టం చేసింది. బరాక్ ఒబామా, మిషెల్ 1992లో వివాహం చేసుకున్నారు మరియు వారికి మాలియా, సాషా అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వీరి వివాహ జీవితంపై ఎప్పుడూ ఏదో ఒక వార్త వస్తూనే ఉంది. బరాక్ ఒబామా 2009 నుండి 2017 వరకు అమెరికా అధ్యక్షుడిగా పనిచేసిన సమయంలో. మిషెల్ ఒబామా, ఒక ప్రముఖ రచయిత్రి మ

రియు సామాజిక కార్యకర్తగా, తన స్వీయచరిత్ర 'బికమింగ్' ద్వారా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు. ఈ పుస్తకంలో ఆమె తన వ్యక్తిగత జీవితం, వివాహం, మరియు బరాక్‌తో తన సంబంధం గురించి హార్ట్ టచింగ్ గా రాసుకొచ్చారు. వీరిద్దరూ ఎల్లప్పుడూ ఒకరికొకరు మద్దతుగా నిలిచారు. విడాకుల పుకార్లను వారు తేలిగ్గా తీసుకుని, వాటిని హాస్యంతో తిప్పికొట్టడం ద్వారా తమ ఐక్యతను మరోసారి నిరూపించారు.

# రేవంత్ రెడ్డి బలమైన, విజనరీ నాయకుడు

- మొదటి పేజీ తరువాయి

ఉన్నారని చెప్పారు. గత ఏడాదిన్నర కాలంగా రేవంత్ ను దగ్గరగా ఉండి చూస్తున్నామని... ఒక బలమైన, విజనరీ నాయకుడి లక్షణాలు రేవంత్ లో కనిపిస్తున్నాయని కితాబునిచ్చారు. సీఎం కావాలని ఎన్నో ఏళ్లుగా రేవంత్ కోరుకున్నారని... ఆ లక్ష్యాన్ని చేరుకోవడానికి పట్టుదలతో శ్రమించారని తెలిపారు. దానికి తోడు ఆయన ప్లానింగ్, టైమ్, అవకాశాలు అన్నీ కలిసి వచ్చాయని చెప్పారు.

ఇచ్చిన హామీలను ఒకటి తర్వాత మరొకటి పూర్తి చేసే పనిలో తాము ఉన్నామని తెలిపారు. ఆ లక్ష్య సాధనలో అనేక పాలసీ నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు.

# హైకోర్టులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఊరట

- మొదటి పేజీ తరువాయి

2020లో రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై గత నెల 20న వాదనలు ముగిశాయి. తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు, ఈరోజు ఉత్తర్వులు వెలువరించింది. ఘటన జరిగిన సమయంలో రేవంత్ రెడ్డి అక్కడ లేరని తేలినట్లు తెలిపింది. ఫిర్యాదుదారు చేసిన ఆరోపణల్లో సరైన సాక్ష్యాధారాలు లేవని పేర్కొంది.

# హెచ్‌సీఏలో అక్రమాల వెనుక బీఆర్ఎస్ నేతలు ఉన్నారు..

- మొదటి పేజీ తరువాయి

విచారణ జరిపి జాన్ మనోజ్, విజయా నంద్, పురుషోత్తం అగర్వాల్, సురేందర్ అగర్వాల్, వంకా ప్రతాప్‌లపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో పెద్దల అండదండలతో జగన్‌మోహన్ రావు హెచ్‌సీఏ ప్రెసిడెంట్ అయ్యారని ఫిర్యాదులో పేర్కొన్నారు. క్రికెట్‌కు సంబంధం లేని రాజకీయ నేతల ప్రమేయంపై విచారణ చేయాలని సీఐడీని టీసీఏ అధికారులు కోరారు. హెచ్‌సీఏ అక్రమాల వ్యవహారంపై సీఐడీతో పాటు ఈడీకి కూడా తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఫిర్యాదు చేసింది. మనీలాండరింగ్ కోణం ఉందని విచారణ జరపాలని టీసీఏ ఫిర్యాదులో తెలిపింది. ఇప్పటికే హెచ్‌సీఏ అక్రమాలపై పూర్తి వివరాలు అందజేయాలని సీఐడీనీ ఈడీ కోరింది.

# బనకచర్ల బాగోతం... రేడియో బయటపెట్టింది

- మొదటి పేజీ తరువాయి

అడ్డంగా దొరికి పోయారని చెప్పారు. ఈ బాగోతాన్ని కవర్ చేసుకోవడానికి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడింది తప్పు అని రేవంత్ రెడ్డి ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. డ్రగ్స్, గంజాయి అంటూ మోకాలుకు, బోడి గుండుకు లింకులు పెడుతున్నారని ఫైర్ అయ్యారు.

జై తెలంగాణ అనవేందుకయ్య అని మేము అడిగితే... తమ పార్టీ పైన ఏదో అంటున్నారన్నారు. రాహుల్ గాంధీ, మీ ఖర్గే కూడా జై తెలంగాణ అన్నారని గుర్తు చేశారు

# ప్రియాంక గాంధీ భర్తపై ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ

- మొదటి పేజీ తరువాయి

కంపెనీ 2008లో గురుగ్రా మ్‌లోని షికోపూర్‌లో 3.5 ఎకరాల స్థలాన్ని ఓంకారేశ్వర్ ప్రాపర్టీ నుంచి కొనుగోలు చేసింది. దీని విలువ రూ. 7.5 కోట్లు. ఆ తర్వాత వాద్రా కంపెనీ ఆ భూమిని రియల్ ఎస్టేట్ కంపెనీ డీఎల్ఎఫ్‌కు రూ. 58 కోట్లకు విక్రయించింది. ఈ డీల్‌పై మనీలాండరింగ్ ఆరోపణలు వచ్చాయి. దీంతో ఈడీ విచారణ జరుగుతోంది. ఈ కేసుకు సంబంధించి 2018లో రాబర్ట్ వాద్రాపై ఎఫ్ఐఆర్ నమోదైంది. వాద్రాతో పాటు నాటి హర్యానా ముఖ్యమంత్రి భూపేందర్ సింగ్ హుడా, రియాల్టీ సంస్థ డీఎల్ఎఫ్, ఓ ప్రాపర్టీ డీలర్ పేరును ఇందులో ప్రస్తావించారు. ఇందులో అవినీతి, ఫోర్జరీ చీటింగ్ తదితర నేరాలు నమోదయ్యాయి.

# బీఆర్ఎస్ నేతలు నా దారికి రావాల్సిందే.. బనకచర్ల వల్ల ఏపీకి లాభం లేదు

- మొదటి పేజీ తరువాయి

రావాల్సిం దేనని సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్లపై రెండు బిల్లులు పెట్టాలని తొలుత డిమాండ్ చేసింది తానేనని కవిత చెప్పారు. న్యాయ నిపుణులతో చర్చించిన తర్వాతే బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ నిర్ణయాన్ని సమర్థించినట్టు చెప్పారు. కేంద్ర జలశక్తి మంత్రితో తెలంగాణ, ఏపీ ముఖ్యమంత్రుల సమావేశంలో పండుగ వాతావరణం కనిపించిందని విమర్శించారు. ఈ సమావేశంలో తొలి చర్చ బనకచర్ల అంశంపైనే జరిగిందని... గోదావరి జలాలను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏపీకి అప్పజెప్పి వచ్చారని మండిపడ్డారు. టెలిమెట్రీలను ఏర్పాటు చేసే అంశంలో విషయం లేదని... కానీ రేవంత్ రెడ్డి దాన్ని తమ విజయంగా చెప్పుకుంటున్నారని విమర్శించారు. బనకచర్ల వల్ల ఏపీకి కూడా ఉపయోగం లేదని... కేవలం కాంట్రాక్టర్ల కోసమే కుట్రపూరితంగా ఆ ప్రాజెక్టును చేపడుతున్నారని ఆరోపించారు. బనకచర్లను తక్షణమే ఆపకపోతే తెలంగాణ జాగృతి న్యాయ పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

# నవోదయ విద్యార్థులతో మాటా మంతి





● నవోదయ విద్యాలయను సందర్శించిన జిల్లా కలెక్టర్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, జులై 17 :**జవహర్ నవోదయ విద్యాలయను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ గురువారం ఉదయం సందర్శించారు. విద్యాలయ మేనేజ్ మెం ట్ కమిటీ మీటింగ్ కు అధ్యక్షత వహించి, విద్యాలయ పనితీరును, ఫలితాలను, గత సంవత్సరం నిర్వహించిన కార్యక్రమాలను సమీక్షించారు. విద్యాలయ ప్రిన్సిపాల్ డా.వై.ఎస్.ఎస్. చంద్రశేఖర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యాలయలో జరుగుతున్న కార్యక్రమాలను విపులంగా వివరించారు. అనంతరం కలెక్టర్ తరగతి గదులను సందర్శించి, విద్యార్థుల నోట్ బుక్స్ పరిశీలించి వారితో మాట్లాడారు. మైగ్రేషన్ విధానంలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని గుణ జిల్లా నుంచి వచ్చి ఇక్కడ చదువుతున్న విద్యార్థుల తో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. తరగతి గదిలో ప్రత్యేకంగా అమర్చిన డిజిటల్ స్మార్ట్ బోర్డులను పరిశీలించారు.

జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. ప్రేమ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జగదీశ్వరరావు, విశాఖ వ్యాలి ప్రిన్సిపాల్ ఈశ్వరి ప్రభా కర్, తల్లిదండ్రుల కమిటీ ప్రతినిధి ఎన్. శ్రీలక్ష్మీ, పాల్గొన్నారు.

# విశాఖ డైరీ రైతుల నుండి నాణ్యమైన పాలు

- సేకరించడంలో మంచి ఫలితాలు
- సాధించామన్నారు.
- విశాఖ డైయిరీ అమ్మకలలో అందరికి సహకారం ఉండాలి





**పద్మనాభం, పెన్ పవర్, జులై 17 :** విశాఖ డైయిరీ పాలు అమ్మకాలు శాఖన్నలో అందరూ సహకారం ఉండాలని విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనందకుమార్ అన్నారు. పద్మ నాభు మండల సమీపంలో ఉన్న విజయనగరం ఎం సి సి సమీపంలో ఉన్న కళ్యాణమండపంలో ఎం సి సి పరిధిలో ఉన్న పద్మనాభం జామి గం ట్యాద డెంకాడ భోగాపురం మండలాలకు సంబంధించి పాల సంఘాల అధ్యక్షులతోనూ కార్యదర్శులతోనూ ప్రత్యక్ష సమావేశం గురు వారం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ డైరీ రైతుల నుండి నాణ్యమైన పాలు సేకరించడంలో మంచి ఫలితాలు సాధించామన్నారు. అయితే ప్రస్తుతం పోటీ ప్రపంచంలో సేకరించిన పాలను మార్కెట్లో అమ్ముకోలేకపోతున్నామన్నారు దీనివల్ల పాలు పౌడర్ చేయడం దాన్ని నిలవచేయడం లక్ష లీటర్ల పాలను ప్రైవేటు వ్యాపారులకు అమ్ము కోవడంలో నష్టపోతున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మన పాలన మనమే అమ్ముకో వడానికి అందరూ సహకరించాలని ఆయన కోరారు. పాల సేకరణ కేంద్ర పరిధిలో మన విశా ఖ డైరీ పాలను పాల పదార్థాలను అమ్మడానికి ఆ సంఘం అధ్యక్షులు కార్యదర్శులు సహకరిం చాలని కోరారు ఈ ప్రాంతంలో సుమారు 75 గ్రామాల్లో మన విశాఖ డైరీ ప్రోడక్ట్ లేకపోవడం తో ఇతర డైరీల ప్రోడక్టను వినియోగదారులు కొనుగోలు చేస్తున్నారన్నారు. కోవిడ్ టైం లో కూడా మనం పాల సేకరణ చేసి అమ్మకాలు చేసామన్నారు మన రైతులతో పాటు మన సిబ్బంది కూడా కష్టపడే ద్వారని ఉందన్నారు. తమిళనాడు కర్ణాటక రాష్ట్రం నుండి కారు చౌకగా పాలు దిగుబడి కావడంతో మన పాలను ఆ ప్రాంతం వారు కొనుగోలు చేయటం లేదని అన్నారు. ప్రస్తుతం అమ్మకానికి పాలతో పాటు డైరీ తయారు చసిన పాల పదార్థాలను కూడా అమ్మకానికి అందుబాటులో ఉంచి సకాలంలో కొనుగోలుదారులు ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు ఎందుకు మీ అందరూ సహకరించాలని కోరారు

# కళా పీఠం ఆధ్వర్యంలో..

● కోట శ్రీనివాసరావు, బి సరోజా దేవి సంస్మరణ సభ





**గోపాలపట్నం, పెన్ పవర్, జూలై 17 :** కళామతల్లి ముద్దుబిడ్డలు స్వర్గీయ కోట శ్రీనివాసరావు మరియు బి సరోజా దేవి గార్ల సంస్మరణ సభ ఈరోజు కళా పీఠం కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా కళాపీఠం అధ్యక్షులు గొరపల్లి బంగార్రాజు, ఉపాధ్యక్షులు బండారు శ్రీనివాసరావు వాళ్ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు నందవరపు సోములు మాట్లాడుతూ తెలుగు చిత్రసీమలో ఎంతో ప్రతిబావంతమైన నటులు కోట శ్రీనివాసరావుని అందుకు తార్కాణం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆయనను తొమ్మిది నంది అవార్డులతో సత్కరించడమేనని కొనియాడారు. బి. సరోజాదేవి గురించి మాట్లాడుతూ పరిణితితో కూడిన నటనా కౌశల్యంతో భారతదేశంలోనే అత్యంత విజయవంతమైన కథానాయకిగా వెలుగొంది, భారత ప్రభుత్వంచే పద్మ శ్రీ మరియు పద్మ భూషణ్ అవార్డులు అందుకున్న నట శిరోమణి అని అన్నారు. గౌరవ అధ్యక్షులు చందు సుబ్బారావు మాట్లాడుతూ తన విలక్షణ నటనా పటిమతో దేశంలోనే పేరెన్నికగన్న నటుడుగా గుర్తించబడిన నటుడు కోట శ్రీనివాసరావని అన్నారు. ప్రధాన కార్యదర్శి కొంత నూకరాజేశ్వరరావు మాట్లాడుతూ ఒక్కరోజు వ్యవధి లోనే ఒక మహానటుడిని మరియు అత్యుత్తమ కథానాయకిని కోల్పోవడం తెలుగు చలన చిత్ర పరిశ్రమకు తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు గోరకాల రామదాసు, గౌరవ సలహాదారులు తాండ్రంగి రామారావు, మిద్ది అప్పారావు, మాజీ ఉపాధ్యక్షులు అండిబోయిన శ్రీనివాస్, గ్రంథాలయ అధికారి నరసింహులు, సభ్యులు వై.రామణారావు, గోరింట్ల సింహాచలం, భాస్కర్ పాణిగ్రాహి,విశ్వేశ్వరరావు, అల్లు నారాయణరావు, ప్రకాశరావు, ఏ.ఎస్.ఆర్ కిషోర్ తదితరులు ప్రసంగించారు.

# పోలీసుశాఖ ప్రతిష్టను పెంచేందుకు స్ఫూర్తితో సమష్టిగా పని చేయాలి

● విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,



**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,విజయనగరం, జులై 17 :**విజయనగరం జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భం గా జిల్లాలో పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్, ఐపిఎస్ గార్ని జిల్లా పోలీసు కార్యాలయంలో జూలై 17న మర్యాద పూర్వకంగా కలిసి, పుష్ప గు చ్ఛాలను, జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ – సంవ త్సర కాలంలో జిల్లా పోలీసులు చాలా కష్టపడి, అంకిత భావంతో విధులను నిర్వహించి జిల్లా ప్రతిష్టను ఇనుమటింపజేసారన్నారు. జిల్లా పోలీసుశాఖలో పని చేస్తున్న అధికారులు, సిబ్బంది సమిష్టిగా, సమర్ధవంతంగా పని చేయడం వలన రాష్ట్రంలోనే ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలిచామన్నారు. ఇటీవల ఐవిఆర్ కాల్స్ తో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసుల పనితీరు గురించి సర్వే చేయగా మహిళలకు భద్రత కల్పించడంలోను, గంజాయి నియంత్రణలోను మన జిల్లా ప్రధమ స్థానంలో నిలిచిందన్నారు. క్రింది స్థాయి అధికారులు, సిబ్బంది అందించిన చక్కని పనితీరు కారణంగానే ఇది సాధ్యమైం దన్నారు. జిల్లాలో గంజాయిని సమర్ధవంతంగా నియంత్రించగలిగామని, మాదక ద్రవ్యాల నియంత్రణకు 'సంకల్పం' కార్యక్రమంను చేపట్టి, యువతను, ప్రజలను ఆలోచింపజేయ గలిగామన్నారు. మాదక ద్రవ్యాలు, రోడ్డు సేఫ్టీ, మహిళల భద్రత, సైబరు సేఫ్టీ పట్ల 'సంకల్ప రధం'తో క్షేత్రస్థాయిలోఅవగాహన కార్యక్రమాలు చేపట్టి, మంచి ఫలితాలు సాధించామన్నారు. పోక్సో కేసుల్లో నిందితులకు కేసు నమోదైన ఆరు మాసాల్లోనే శిక్షలుపడే విధంగా చర్యలు చేపట్టి, మహిళల భద్రతకు భరోసా కల్పించామన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోకూడా పని చేసి, జిల్లా పోలీసుశాఖ ప్రతిష్టను ఇనుమటింప జేయాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, అదనపు ఎస్పీ (ఎఆర్) జి.నాగేశ్వర రావు, విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, బొబ్బిలి డిఎస్పీ జి.భవ్యారెడ్డి, చీపురుపల్లి డిఎస్పీ రాఘవులు, మహిళా పిఎస్ డిఎస్పీ ఆర్.గోవిందరావు,డిటిసి డిఎస్పీ ఎం.వీరకుమా ర్, ఎఆర్ డిఎస్పీ వై.రవీంద్రా రెడ్డి, పలువురు సిఐలు, ఆర్ఎస్ఐలు, ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని జిల్లా ఎస్పీ గార్కి శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీ స్వామివారి నిత్య అన్నదానానికి లక్ష రూపాయలు విరాళం



**సింహాచలం, పెన్ పవర్, జూలై 17 :** శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం, సింహాచలం, విశాఖపట్నం సిరిపురం ప్రాంతంలోని సాయిశిఖరా ఎన్క్లేవ్, బాలాజీనగర్ నివాసితులు కోసూరు.ఎకేస శ్రీనివాస హరిగోపాల్ మరియు హిమబిందు శ్రీ స్వామివారి నిత్య అన్నప్రసాద నిధికి రూ.లక్ష రూపాయలు ఔదార్యంగా విరాళంగా అందజేశారు.

ఈ విరాళాన్ని వారు దేవస్థాన పి.ఆర్.ఓ కార్యాలయంలో చెల్లించి, అధికారిక రసీదు పొందారు. వీరిని పర్యవేక్షణాధికారి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో, పి.ఆర్.ఓ నాయుడు మరియు జూనియర్ సహాయకులు వరాహ నరసింహం దేవస్థానం తరపున విరాళ బాండ్ అందజేశారు.

తరువాత స్వామివారి దర్శనం చేసుకుని, విశేష పుణ్యఫలాన్ని పొందారు. ఆలయ అధికారులు వీరిని శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. దేవస్థానానికి విరాళాలగా ముందుకు వచ్చే భక్తులకు దేవస్థానం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇలా భక్తుల సహకారంతో నిత్య అన్నప్రసాద సేవ మరింత విస్తృతంగా సాగుతుందని ఆలయ అధికారులు తెలిపారు.

# 66 వార్డులో శానిటేషన్ పనులు



**గాజువాక: పెన్ పవర్, జూలై 17:**66వ వార్డు లో కణితి రోడ్డు సింహగిరి కాలనీ కి వెళ్లే మార్గంలో కొద్దు గా పాటి వర్షానికే మెయిన్ డ్రైను జామ్ అయ్యే మొత్తం ప్రధాన కాలువ పూర్కు పోవడం వల్ల ప్రధాన రోడ్డు కి మొత్తం చెత్త నీళ్లు రావటంతో మున్సిపాలిటీ సిబ్బంది శానిటేషన్ సిబ్బంది త్వరగా వచ్చి ఈ సమస్యను పరిష్కరించారు,, మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు, అలాగే చుట్టుపక్కల ఉన్న ప్రతి ఒక్కరు కూడా వచ్చే సమస్యను పరిష్కరించారు.

# యువతిపై వేధింపులు నిందితునకు 1సం. సాధారణ జైలు,జరిమానా

● విజయనగరం మహిళా పిఎస్ డిఎస్పీ ఆర్.గోవిందరావు



**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, జులై 17 :** విజయనగరం మహిళా పోలీసు స్టేషనులో 2023సం.లో మహిళపై వేధింపులకు పాల్పడిన కేసులో నిందితుడుకి ఒక సంవత్సరం సాధారణ జైలు, వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తూ విజయనగరం మహిళా కోర్టు కమ్ 5 వ ఎడిజె కోర్టు న్యాయమూర్తి ఎన్. పద్మావతి గారు తీర్పు వెల్లడించినట్లుగా విజయనగరం మహిళా పిఎస్ డిఎస్పీ ఆర్.గోవిందరావు జూలై 17న తెలిపా రు. వివరాల్లోకి వెళ్ళితే.. తిరుపతి జిల్లాకు చెందిన నిందుతుడు ముప్పాల అశ్విన్రెడ్డి నెల్లిమర్ల మిమ్స్ కళాశాలలో చదువుతున్న సమయంలో అదే కళాశాలలో చదువుతున్న ఒక యువతితో పరియచం ఏర్పరుచుకొని వివిద సందర్భాల్లో ఆమె వద్ద నుండి రూ. 3లక్షల రూపాయలు తీసుకున్నట్లు, ఆమెను ప్రేమిస్తున్నానని వెంటపడి వేధించి, గొడవ పడినట్లు విజయనగరం మహిళా పోలీసు స్టేషనులో తే. 30-03-2023 దిన ఫిర్యాదు చేసారు. భాదితరాలు ఇచ్చిన ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి మహిళా పిఎస్ ఎస్ఐఐ పద్మావతి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసి, నిందితునికి అరెస్టు చేసి, కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు.కోర్టు విచారణలో నిందుతుడు ముప్పాల అశ్విన్రెడ్డి వేధింపులకు పాల్పడినట్లుగా రుజువు కావడంతో ఒక సంవత్సరం సాధారణ జైలు, వెయ్యి రూపాయ లు జరిమానా విధిస్తూ విజయనగరం మహిళా కోర్టు కమ్ 5 వ ఎడిజె కోర్టు న్యాయమూర్తి ఎన్. పద్మావతి గారు జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారని మహిళా పిఎస్ డిఎస్పీ తెలిపా రు .ఈ కేసులో పోలీసువారి తరుపున ఎపిపి ఎన్. శకుంతల వాదనలు వినిపించగా, కేసును అప్పటి ఎస్ఐ ఎన్. పద్మావతి దర్యాప్తు చేయ గా, కోర్టు కానిస్టేబులు జి. సూరపునా యుడు, సిఎంఎస్ మహిళా కానిస్టేబుల్ సి.హెచ్. సౌజ న్య సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపర్చా రని మహిళా పిఎస్ డిఎస్పీ ఆర్.గోవిందరావు తెలిపారు.

# జీకే వీధి తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన హెచ్ అన్నాజీ రావు




**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జులై 17:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల తహసీల్దారుగా హెచ్ అన్నాజీ రావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహించే అన్నాజీ రావు ప్రమోషన్ పై గూడెం కొత్త వీధి మండలానికి తాసిల్దారుగా బదిలీపై వచ్చారు. మండలంలో రెవెన్యూ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# అప్పన్న స్వామిని దర్శించుకున్న ఇస్రో చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్





**సింహాచలం, పెన్ పవర్, జూలై 17 :** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్, గురువారం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామివారి దర్శనార్థం సింహాచలం విచ్చేశారు. ఆయనతో పాటు ప్రత్యేక బృందం కూడా స్వామివారి సన్నిధికి విచ్చేసింది. ఇస్రో చైర్మన్‌ను ఆలయ అధికారులు ఘనంగా స్వాగతించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు ఆదేశాల మేరకు, ఆలయ పర్యవేక్షణాధికారి జి.వి.ఎస్.కె ప్రసాద్, పిఆర్ఓ నాయుడు నాదస్వర వేదమంత్రాలతో అతిథులను ఆహ్వానించి, స్వామివారి దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా వారు కప్పస్థంభం ఆలింగనం, బేడా మండప ప్రదక్షిణ చేసుకున్నారు. అనంతరం వేద పండితులు వేదాశీర్వచనాలు అందజేశారు. చివరగా దేవస్థానం తరఫున డాక్టర్ నారాయణన్ ని శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి పటము మరియు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో, జూనియర్ సహాయకులు వరాహనరసింహం తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్న స్వామిని దర్శించుకున్న ఇస్రో చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్





**సింహాచలం, పెన్ పవర్, జూలై 17 :** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్, గురువారం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామివారి దర్శనార్థం సింహాచలం విచ్చేశారు. ఆయనతో పాటు ప్రత్యేక బృందం కూడా స్వామివారి సన్నిధికి విచ్చేసింది. ఇస్రో చైర్మన్‌ను ఆలయ అధికారులు ఘనంగా స్వాగతించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు ఆదేశాల మేరకు, ఆలయ పర్యవేక్షణాధికారి జి.వి.ఎస్.కె ప్రసాద్, పిఆర్ఓ నాయుడు నాదస్వర వేదమంత్రాలతో అతిథులను ఆహ్వానించి, స్వామివారి దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా వారు కప్పస్థంభం ఆలింగనం, బేడా మండప ప్రదక్షిణ చేసుకున్నారు. అనంతరం వేద పండితులు వేదాశీర్వచనాలు అందజేశారు. చివరగా దేవస్థానం తరఫున డాక్టర్ నారాయణన్ ని శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి పటము మరియు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో, జూనియర్ సహాయకులు వరాహనరసింహం తదితరులు పాల్గొన్నారు.

# అవసరమైన సాంకేతిక పరికరాలను అందజేసిన జిల్లా ఎస్పీ





**అనకాపల్లి, పెన్ పవర్, జులై 17 :** ఐసిజెఎస్ 2.0 ప్రాజెక్ట్ అమలు కోసం పోలీస్ స్టేషన్లకు డెస్క్‌టాప్‌లు, వెబ్‌కెమెరాలు, ఎం.ఎఫ్.ప్రింటర్లను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అందజేశారు. అనకాపల్లి జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో ఐసిజెఎస్ 2.0 ప్రాజెక్ట్ అమలు చేయడానికి అవసరమైన సాంకేతిక పరికరాలను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అందజేశారు. ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, టెక్నికల్ సర్వీసెస్, ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన 136 ఆల్ ఇన్ వన్ డెస్క్‌టాప్‌లు, 34 వెబ్ కెమెరాలు, 39 ఎం.ఎఫ్.ప్రింటర్లు జిల్లాలోని 34 పోలీస్ స్టేషన్లకు పంపిణీ చేయనున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఇంటర్-ఆపరబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్ ఐసిజెఎస్ 2.0 అనేది క్రిమినల్ జస్టిస్ సిస్టమ్‌లోని వివిధ భాగాలను (పోలీస్, కోర్టులు, జైళ్లు, ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్స్, ప్రాసిక్యూషన్) సమన్వయం చేసి, డేటా మరియు సమాచారాన్ని సులభంగా పంచుకునే విధంగా రూపొందించిన ఒక ప్రాజెక్టు అని తెలిపారు. పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి. ఈ సాంకేతిక పరికరాల ద్వారా కేసుల దర్యాప్తు వేగవంతం అవుతూ, విధుల నిర్వహణలో నాణ్యత మరింతగా పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, ఇన్స్పెక్టర్లు వెంకట నారాయణ, విజయ్ కుమార్, అశోక్ కుమార్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నాన్ బైలబుల్ వారెంట్ల అమల్లో ప్రతిభ కనబరిచిన పోలీస్లు






సిబ్బందిని ప్రశంసించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

**అనకాపల్లి, పెన్ పవర్, జూలై 17 :** అనకాపల్లి జిల్లాలో రిపోర్ట్ అయిన గంజాయి కేసులు మరియు ఇతర తీవ్రమైన కేసుల్లో నాన్ బైలబుల్ వారెంట్లను సమర్థవంతంగా అమలు చేయడానికి, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మార్గనిర్దేశనలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, వివిధ రాష్ట్రాలు మరియు ఇతర జిల్లాల్లో ఉన్న వారెంట్లకు సంబంధించి నిందితులను గుర్తించి ఐటీ కోర్ శ్రీధర్ టెక్నికల్ సపోర్ట్ తో వారెంట్లను చట్టప్రకారం అమలు చేసామన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రత్యేకంగా బ్రీఫింగ్ నిర్వహించి, సిబ్బంది ఎదుర్కొన్న ఇబ్బందులు, ఇతర రాష్ట్ర పోలీసుల సహకారం తదితర అంశాలపై చర్చించారు. నాన్ బైలబుల్ వారెంట్లను ఎగ్జిక్యూట్ చేయడం వల్ల చట్టపరమైన చర్యలు వేగవంతం కావడం, నిందితులను కోర్టు ముందు హాజరు పరచడం ద్వారా బాధితులకు న్యాయం జరుగుతుందన్నారు. అత్యంత వ్యయ ప్రయాసలతో ఇతర రాష్ట్రాలు ఉత్తర ప్రదేశ్, బీహార్, జార?ండ్, ఉమ్మడి రాష్ట్రంలో ఇతర జిల్లాలు వరంగల్, కడప, ఈస్ట్ గోదావరి, విజయనగరం, విశాఖపట్నం సిటీ తదితర ప్రాంతాలకు వెళ్లి నాన్ బైలబుల్ వారెంట్లను విజయవంతంగా అమలు చేసిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. జిల్లాలో న్యాయం సాధించడానికి పోలీసులు కట్టుబడి పనిచేస్తున్నారు. అందులో భాగంగా నాన్ బైలబుల్ వారెంట్లు అమలు చేయడం చాలా ముఖ్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, డిసీఆర్బి ఇన్స్పెక్టర్ ఎస్.లక్ష్మణమూర్తి, సిసిఎస్ ఎస్సై పి.రమేష్, ఎలమంచిలి ట్రాఫిక్ ఎస్సై బి.రామకృష్ణ, రాంబిల్లి ఎస్సై డి.నాగేంద్ర వారి బృందాలు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.






# వైభవంగా స్వామివారి స్వర్ణ పుష్పార్చన







**సింహాచలం, పెన్ పవర్, జూలై 17:** శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారి దేవస్థానం సింహాచలం, ఆలయ వైదిక సిబ్బంది ఆలయ అధికారులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా శ్రీ స్వామివారికి 108 బంగారు స్వర్ణ పుష్పార్చన అత్యంత వైభవంగా జరిగింది. స్వర్ణ పుష్పార్చనలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వర్ణ తులసీదళార్చన అత్యంత వైభవంగా, సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి, ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధిష్టింప జేసి, వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామివారి స్వర్ణ పుష్పార్చన సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు శ్రీ స్వామివారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు.

# టిడ్కో హౌసింగ్ అధికారులతో సమీక్షించిన పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల





**పెందుర్తి, పెన్ పవర్, జూలై 17 :** టిడ్కో హౌసింగ్ సంబంధిత అధికారులతో సమీక్ష కార్యక్రమం నిర్వహించిన జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు సమీక్షించారు. పెందుర్తి నియోజకవర్గం, సుజాతనగర్ క్యాంపు కార్యాలయంలో టిడ్కో హౌసింగ్ కి సంబంధించిన వివరములపై అధికారులతో సమీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ పీడీ సత్యవేణి, జీవీఎంసీ జోన్ 8 జోనల్ కమిషనర్ హైమావతి ఏపీడిఓ చిరంజీవిరావు, ఏపీ టిడ్కో డీఈ రాజేష్, ఏఈ రవి, ఏఈ అనూష తదితరులు పాల్గొన్నారు.



# పసుపులేటి లక్ష్మి విమల దామనపల్లి పంచాయతీ ఇంజనీరింగ్ అసిస్టెంట్‌గా బాధ్యతల స్వీకరణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 17:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని దామనపల్లి పంచాయతీ సచివాలయంలో పసుపులేటి లక్ష్మి విమల గురువారం ఇంజనీరింగ్ అసిస్టెంట్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రటరీ రుత్తుల వెంకట శివలక్ష్మి సమక్షంలో ఆమె విధుల్లో చేరారు.ఇంతకు ముందు రింతాడ సచివాలయం-2లో సేవలందించిన లక్ష్మి విమల, బదిలీపై దామనపల్లికి వచ్చినట్లు వెల్లడించాయి. సచివాలయ అభివృద్ధిలో తన పాత్రను నిబద్ధతతో నిర్వహించేందుకు ఆమె సన్నద్ధంగా ఉన్నారు.

# బొంతువలస గ్రామంలో ఘనంగా గ్రౌండింగ్ మేళా



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జులై 17:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం పెదవలస పంచాయతీ బొంతువలస గ్రామంలో మండల గృహ నిర్మాణ శాఖ ఏఈ సెగ్గే సూరిబాబు ఆధ్వర్యంలో సుమారు 13 ఇండ్లకు సంబంధించి గ్రౌండింగ్ మేళా నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి బి బాబు నాయక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిడి బాబు నాయక్ మాట్లాడుతూ పీఎం జన్ మన్ గృహాలకు ప్రభుత్వం 45 కోట్లు విడుదల చేసిందని లబ్ధిదారుల ఖాతాలోకి వారం రోజుల్లో జమ అవుతాయని తెలిపారు. గృహాలు మంజూరు అయిన లబ్ధిదారులందరూ త్వరగా ఇల్లు కట్టుకోవాలని, పీఎం జన్ మన్ గృహాలకు తగినంత నిధులు ఉన్నందువలన గృహ నిర్మాణ పనులు ప్రారంభించని లబ్ధిదారులు కూడా వేగవంతంగా గృహాలు కట్టుకోవాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పి. కృష్ణారావు, వైస్ ఎంపీపీ సిహెచ్.ఆనందరావు,వర్క్ ఇన్స్పెక్టర్ పి.చిట్టి పడాల్, గ్రామ పెద్దలు కే బాలయ్య, ఎం. బాబురావు, ఎం. సూర్యనారాయణ, పి. సన్యాసిరావు, పి.జగన్, జి. సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# క్రెడిట్ కార్డు యాక్టివేషన్ మోసం: నిమిషాల్లో 1.42 లక్షలు మాయం



**హైదరాబాద్ పెన్ పవర్:** క్రెడిట్ కార్డు యాక్టివేషన్ పేరుతో జరుగుతున్న ఆన్‌లైన్ మోసాలపై ముంబై పోలీసులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. గత నెల మే 3 నుంచి మే 30 మధ్య, ముంబై నగరంలో కనీసం 19 మందికి పైగా క్రెడిట్ కార్డు దారులు ఈ మోసగాళ్ల వలలో చిక్కుకుని ?8 లక్షలకు పైగా నష్టపోయినట్లు అధికారులు తెలిపారు. బాధితుల్లో ఒక్కొక్కరు ?20,554 నుంచి గరిష్టంగా ?1.42 లక్షల వరకు కోల్పోయినట్లు సమాచారం.

**మోసగాళ్ల కొత్త పంథా: కాలర్ ఐడీ స్పూఫింగ్**

ఈ మోసగాళ్లు అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రజలను మోసం చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. "మీ కొత్త క్రెడిట్ కార్డును యాక్టివేట్ చేయాలి" అంటూ బ్యాంకు ఉద్యోగులుగా నమ్మబలికిన మోసగాళ్లు, కాలర్ ఐడీ స్పూఫింగ్ ద్వారా తమ ఫోన్ నంబర్లను బ్యాంకుల అధికారిక హెల్ప్‌లైన్ నంబర్ల మాదిరిగా కనిపించేలా చేశారు. కాల్‌కు స్పందించిన బాధితుల నుండి క్రెడిట్ కార్డు నంబర్, పిన్ ( , వన్-టైమ్ పాస్‌వర్డ్ వంటి కీలక సమాచారాన్ని చాకచక్యంగా రాబట్టారు. ఈ వివరాలు అందగానే, నిమిషాల వ్యవధిలోనే బాధితుల బ్యాంక్ ఖాతాల నుండి డబ్బును కొల్లగొట్టి, పలు ఆన్‌లైన్ లావాదేవీలకు పాల్పడినట్లు పోలీసులు వివరించారు.

**ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు: సైబర్ పోలీసుల సూచనలు**

సైబర్ నేరగాళ్ల నుండి తమను తాము రక్షించుకోవడానికి ప్రజలు ఈ క్రింది సూచనలను తప్పకుండా పాటించాలని సైబర్ క్రైమ్ విభాగం కోరింది. బ్యాంకులు లేదా ఏ ఆర్థిక సంస్థ కూడా ఫోన్ కాల్స్, SMS లేదా ఈమెయిళ్ల ద్వారా మీ CVV, PIN, OTP వంటి వ్యక్తిగత వివరాలను ఎప్పటికీ అడగవు. అలాంటి కాల్స్ వస్తే వెంటనే ఫోన్ కట్ చేయండి. బ్యాంకు నుండి వచ్చిందని మీకు అనుమానం కలిగించే ఏదైనా కాల్ లేదా మెసేజ్ వస్తే, వెంటనే మీ బ్యాంక్ అధికారిక హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేసి వివరాలను ధృవీకరించండి. మీకు వచ్చిన నంబర్‌కు తిరిగి కాల్ చేయవద్దు. మీ SMS మరియు ఈమెయిల్ అలర్ట్‌లను ఎల్లప్పుడూ ఆన్‌లో ఉంచుకోండి. మీ క్రెడిట్ కార్డు లేదా బ్యాంక్ ఖాతాలో జరిగే ప్రతి లావాదేవీని నిరంతరం పర్యవేక్షించండి. ఏదైనా అనుమానాస్పద లావాదేవీని గమనిస్తే వెంటనే చర్య తీసుకోండి. మీకు అవసరం లేనప్పుడు అంతర్జాతీయ లేదా కాంటాక్ట్‌లెస్ లావాదేవీలను నిలిపివేయండి. మీ కార్డుపై గరిష్ట లావాదేవీ పరిమితులను సెట్ చేసుకోవడం ద్వారా మోసం జరిగినా నష్టాన్ని తగ్గించుకోవచ్చు.

**మోసపోయినట్లయితే తక్షణ చర్యలు:**

ఒకవేళ ఎవరైనా ఈ తరహా మోసానికి గురైనట్లయితే, తక్షణమే ఈ క్రింది చర్యలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. వెంటనే మీ బ్యాంకుకు ఫోన్ చేసి, మీ క్రెడిట్ కార్డును బ్లాక్ చేయమని కోరండి. అనధికార లావాదేవీల గురించి తెలియజేయండి. భారత ప్రభుత్వ సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయండి. వెబ్‌సైట్: cybercrime.gov.in.. హెల్ప్‌లైన్: 1930

ఈ మోసానికి గురైనవారిలో వృత్తిపరులు, వ్యాపారులు, తల్లిదండ్రులు ఉన్నారని, ఇది ఎవరికైనా జరగవచ్చని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, సైబర్ మోసగాళ్ల వలలో పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# బాలయ్యకు జగన్ వరం.. హిందూపురంలో ఇక అన్ స్టాపబుల్!



**హైదరాబాద్ పెన్ పవర్:** హిందూపురంలో ఎమ్మెల్యే బాలకృష్ణకు వైసీపీ అధినేత జగన్మోహనరెడ్డి బంపర్ ఆఫర్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. 1983 నుంచి టీడీపీకి కంచుకోట వంటి హిందూపురంలో వైసీపీ అంతర్గత విభేదాలతో సతమతమవుతోంది. అయితే నేతల మధ్య భేదాభిప్రాయాలను చక్కదిద్ది పార్టీని బలోపేతం చేయాల్సిన వైసీపీ అధినేత, అందుకు విరుద్ధమైన నిర్ణయం తీసుకున్నట్లు పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. హిందూపురంలో టీడీపీకి చిరకాల ప్రత్యర్థిగా పోరాడుతున్న నవీన్ నిశ్చల్, ఆయన అనుచరుడు వేణుగోపాలరెడ్డిని వైసీపీ సస్పెండ్ చేసింది. దీంతో వైసీపీ సమన్వయకర్త దీపికకు లైన్ క్లియర్ చేసినట్లు వైసీపీ భావిస్తున్నా, ఈ పరిణామం టీడీపీకి ముఖ్యంగా సినీనటుడు ఎమ్మెల్యే బాలకృష్ణకు కలిసివస్తుందన్న విశ్లేషణలే వ్యక్తమవుతున్నాయి. హిందూపురంలో బాలకృష్ణ మూడుసార్లు గెలిచారు. 1983లో టీడీపీ ఆవిర్భావం నుంచి ఈ స్థానం టీడీపీకి కంచుకోటగా చెబుతారు. 1985లో అప్పటి ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ హిందూపురంలో పోటీ చేసి గెలిచారు. ఇక అప్పటి నుంచి ఆయన హిందూపురంనే తన కోటగా మార్చుకున్నారు. ఎన్టీఆర్ వరుసగా మూడుసార్లు, ఆయన తర్వాత ఆయన కుమారుడు హరికృష్ణ ఒక సారి, ఆ తర్వాత బాలకృష్ణ మూడు సార్లు ఇక్కడ నుంచి గెలిచారు. మధ్యలో 1999 నుంచి 2009 ఎన్నికల వరకు మూడుసార్లు ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు కాకుండా, స్థానిక నేతలకు పార్టీ అవకాశం ఇచ్చింది. ఇక 2014లో బాలకృష్ణ ఆరంగేట్రం చేశాక హిందూపురం ఆయన అడ్డాగా మారింది. ఇదే సమయంలో 2004 నుంచి స్థానిక నేత నవీన్ నిశ్చల్ టీడీపీకి గట్టిపోటీనిస్తూ వచ్చారు. తొలుత కాంగ్రెస్, ఆ తర్వాత వైసీపీ నుంచి పోటీ చేసిన ఆయనను 2019 ఎన్నికల్లో టికెట్ ఇవ్వలేదు. బాలయ్యపై పోలీసు అధికారి ఇక్బాల్ ను పోటీకి పెట్టింది వైసీపీ. అదేవిధంగా 2024 ఎన్నికల్లో సైతం నవీన్ నిశ్చల్ ను కాదని తిప్పేగౌడ నారాయణ్ దీపిక అనే మహిళా నేతను రంగంలోకి దింపింది.

2019 ఎన్నికల్లో ఓటమి తర్వాత ఇక్బాల్ ను ఎమ్మెల్సీ చేస్తే, ఆయన గత ఎన్నికల ముందే టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. అదేసమయంలో టికెట్ నిరాకరించినా టీడీపీ వ్యతిరేక భావజాలంతో నవీన్ నిశ్చల్ పార్టీనే అంటిపెట్టుకుని ఉన్నారు. 2004 నుంచి 2014 వరకు నాలుగు సార్లు పోటీ చేసి ఓడిపోయిన నవీన్ నిశ్చల్ కు హిందూపురంలో గట్టి పట్టు ఉంది. అయితే టీడీపీ బలం, నందమూరి కుటుంబ ప్రభావంతో ఆయన నెగ్గుకురాలేకపోతున్నారు. ఈ పరిస్థితుల్లో ఆయన ఉంటే తమకు గుర్తింపు ఉండదన్న కారణంగా వైసీపీలో ఆయన ప్రత్యర్థులు నవీన్ నిశ్చల్ కు పొగబెట్టారని అంటున్నారు. గత ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపునకు సహకరించలేదని నవీన్ నిశ్చల్ పై దీపిక వర్గం గుర్రుగా ఉంది. ఈ నేపథ్యంలోనే ఏడాదిగా హిందూపురంలో వైసీపీ రెండు వర్గాలుగా విడిపోయిందని అంటున్నారు.

ఇక ఈ నెల 8న జరిగిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జయంతి వేడుకల్లో ఈ విభేదాలు మరోమారు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. వచ్చే ఎన్నికల్లో తాను ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని వైఎస్ జయంతి కార్యక్రమంలో ప్రకటించడంతో దీపిక వర్గం షాక్ తిన్నట్లు చెబుతున్నారు. అయితే ఈ విషయంలో జోక్యం చేసుకుని, అలాంటి ప్రకటనలు చేయొద్దని నవీన్ నిశ్చల్ ను సర్ది చెప్పాల్సిన వైసీపీ అధిష్టానం ఏకంగా ఆయనను పార్టీ నుంచి బహిష్కరించింది. పార్టీకి ఏ మాత్రం బలం లేని హిందూపురం వంటి నియోజకవర్గాల్లో సీనియర్లను కాపాడుకుంటూ బలం పుంజుకోవాల్సింది పోయి ఇలా బటయకు పంపడంపై కార్యకర్తలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిణామం ప్రత్యర్థి, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు కలిసివస్తుందని వైసీపీ శ్రేణులే వ్యాఖ్యానిస్తున్నాయి. ఇప్పటికే ఎమ్మెల్యే బాలకృష్ణ నియోజకవర్గంలో అభివృద్ధి పనులతో దూసుకుపోతున్నారు. తనకు ప్రత్యర్థులే లేకుండా ఉండేలా పావులు కదుపుతున్నారు. గత ఎన్నికల ముందు మాజీ ఎమ్మెల్సీ ఇక్బాల్ ను పార్టీలో చేర్చుకున్న బాలకృష్ణ... నవీన్ నిశ్చల్ విషయంలోనూ అదే నిర్ణయం తీసుకుంటారా? అనే చర్చ మొదలైంది. హిందూపురం నియోజకవర్గంలో పార్టీ ఇప్పటికే బలంగా ఉందనే అభిప్రాయం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రత్యర్థి శిబిరం నుంచి ప్రధాన నేతలు వస్తే ఎవరైనా కాదంటారా? అని అంటున్నారు. అయితే తన రాజకీయ జీవితం మొత్తం టీడీపీపై పోరాడటానికే కేటాయించిన నవీన్ నిశ్చల్.. ఇప్పుడు భవిష్యత్తు కోసం టీడీపీతో చేతులు కలుపుతారా? లేక జనసేన, బీజేపీల్లో చేరతారా? అనేది చర్చకు తావిస్తోంది. మూడు పార్టీల్లో ఎటువైపు ఆయన మొగ్గినా వైసీపీకి మరింత ఇబ్బందే అంటున్నారు. ఇదే సమయంలో బాలయ్యకు అంతా కలిసివచ్చినట్లేనని అంటున్నారు.

# మీకు 'రిటర్న్ ట్రిప్ ఎఫెక్ట్' ఉందా?.. ఎందుకు ఉందంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఎక్కడికైనా ప్రయాణించిన సమయాల్లో.. వెళ్లినప్పుడు మాత్రం చాలా దూరం ప్రయాణించినట్లు అనిపిస్తూ, వచ్చేటప్పుడు మాత్రం 'త్వరగా వచ్చేశామూ అనే అనుభూతి చాలా మందికి చాలా సందర్భాల్లో కలిగి ఉంటుంది. దీనినే 'రిటర్న్ ట్రిప్ ఎఫెక్ట్' అంటారు. అయితే, ఈ భావన కొత్త ప్రదేశాలకు వెళ్లినప్పుడు స్పష్టంగా అనిపిస్తుందని అంటున్నారు.

ఆవును... రోజూ ప్రయాణాలు చేసే ఆఫీసు వంటి తెలిసిన చోట్లకు చేసే ప్రయాణాల సంగతి అలా ఉంచితే... ఎప్పుడైనా దూరం ప్రయాణాలు చేసిన సమయంలో వెళ్లినప్పుడు స్లోగా.. వచ్చేటప్పుడు ఫాస్ట్ గా ప్రయాణం జరిగిందనే భావననే రిటర్న్ ట్రిప్ ఎఫెక్ట్ అంటారు. ఈ భావన ఏర్పడటానికి గల కారణాలను వైద్యులు వెల్లడిస్తున్నారు.

ఇందులో భాగంగా... ఎక్కడికైనా వెళ్తున్నప్పుడు ఆ ప్రాంతం కొత్తది అయితే ప్రతీ విషయాన్ని చూసుకుంటూ, గుర్తుపెట్టుకునే ప్రయత్నం చేస్తూ వెళ్తుంటామని.. అందుకే సమయం ఎక్కువ పట్టినట్లు అనిపిస్తుందని.. అయితే, తిరిగి వస్తున్నప్పుడు ఆ మార్గం తెలిసిందే కాబట్టి అంతగా పట్టించుకోమని.. అందుకే మెదడుకు కాస్త రిలాక్స్ ఇవ్వడంతో త్వరగా వచ్చేసినట్లు అనిపిస్తుందని చెబుతున్నారు. ఒక చోటుకి వెళ్లేటప్పుడు ఆ ప్రదేశంపై ఆసక్తి, అంచనాలు ఎక్కువగా ఉంటాయని.. దీంతో మెదడుపై పని పెరుగుతుందని.. అదే, తిరుగు ప్రయాణంలో ఇవేవీ ఉండవని.. దీంతో ఆ సమయంలో సంతోషానికి కారణమయ్యే డోపమైన్ లెవెల్స్ మెదడులో పెరుగుతాయని.. అందుకే ఆ తిరుగు ప్రయాణం చిన్నదిగా, షార్ట్ కట్ లో వచ్చేసినట్లు అనిపిస్తుందని చెబుతున్నారు.

ఈ క్రమంలో... 2011లో 'రిటర్న్ ట్రిప్ ఎఫెక్ట్'కు సంబంధించి నెదర్లాండ్స్ కు చెందిన శాస్త్రవేత్తలు వాన్ డీ వెన్, రిజ్స్విక్, రాయ్ ఒక కాగ్నిటివ్ స్టడీ చేశారు. ఈ పరిశోధన కోసం కొంతమందితో.. బస్సు, సైకిల్, నడక ద్వారా ప్రయాణాలు చేయించారు. వీరికి అన్ని సందర్భాల్లోనూ తిరుగు ప్రయాణానికి తక్కువ సమయం పట్టిన అనుభూతి పొందినట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలోనే... వెళ్తున్నప్పుడు కొత్త రహదారులు, ట్రాఫిక్, పరిసరాలను మెదడు గ్రహిస్తూ కాగ్నిటివ్ లోడ్ ను ఎక్కువగా అనుభవిస్తుందని తెలిపారు. అయితే... తిరుగు ప్రయాణంలో అప్పటికే ఆ పరిసరాలతో ఏర్పడిన పరిచయం వల్ల కాగ్నిటివ్ లోడ్ తగ్గుతుందని తేలిందని వెల్లడించారు.

అయితే... ఇది అప్పుడప్పుడూ వెళ్లే దూర ప్రాంతాల విషయంలోనే కాదు.. రెగ్యులర్ గా వెళ్లే ప్రదేశాల విషయంలోనూ ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. ఉదాహరణకు... రోజూ ఆఫీస్ కు వెళ్లేటప్పుడు.. సమయానికి చేరుకుంటానా? ట్రాఫిక్ అవాంతరం ఏర్పడుతుందా? వంటి అనేక ఆలోచనలు ఉంటాయని అంటున్నారు.

అయితే... తిరిగి వచ్చేటప్పుడు ఆ టెన్షన్ ఉండకపోవడం వల్ల.. తిరుగు ప్రయాణాల్లో ఆందోళనలు, ఆలోచనలు తక్కువగా ఉండటంవల్ల.. సమయం తక్కువ పట్టినట్లు అనిపిస్తుందని చెబుతున్నారు.

# రూ. 6 తో ఒక్కరోజులో కోటీశ్వరుడు.. ఆ డబ్బులతో ఏం చేస్తానని ఫిక్స్ అయ్యాడంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** సుమతీ శతకంలో ఒక పద్యం గుర్తుందా..? 'సిరితా వచ్చిన వచ్చును సలలితముగ నారకేశ సలిలము భంగిన్'. ప్రస్తుతం శతకంలో రెండో సగం పక్కన పెడతాం. సంపద అనేది కొబ్బరి కాయలో నీటిలాగా ఎప్పుడు ఎలా వస్తుందో ఎవరికీ తెలియదుగా.. అదే విధంగా కోటగారు ఒక ఇంటర్వ్యూలో చెప్పారు.. గుమ్మడి పండు అంత టాలెంట్, కష్టం ఉన్నా.. ఆవగింజంత అదృష్టం లేకుంటే ఏమీ చేయలేమని. అలాంటిదే లక్కీ లాటరీ కూడా. ఈ లాటరీలు పేదవాడిని ఒక్కసారిగా కోటీశ్వరుడిని చేస్తుంది. కేరళలో ఓనమ్ పండుగ సందర్భంగా లాటరీ ఏర్పాటు చేస్తారు. దాదాపు 30 కోట్లకు పైగా బంపర్ ప్రైజ్. ఈ లాటరీ వరించడం కూడా అదృష్టమే. పంజాబ్ లోని కూలి ఒకే ఒక్క రాత్రిలో కోటీశ్వరుడయ్యాడు. ఆయన కథ తెలుసుకుంటే ఆశ్చర్యం కలుగకమానదు. పంజాబ్ రాష్ట్రంలోని మోగా జిల్లాకు చెందిన జస్మాయిల్ సింగ్ కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆయనకు భార్య పిల్లలు ఉన్నారు. రోజు కూలి చేస్తేనే కుటుంబం పొట్టనిండేది. కోట్లు ఉండాలని కాదు.. రోజు కుటుంబం కడుపు నింపడం తప్ప ఆయనకు పెద్దగా ఏ కోరికలు లేవు. అయితే ఒక రోజు పని ఉందని ఫిరోజ్ పూర్ కు వెళ్లాడు. అక్కడ ఆయన దృష్టి లాటరీ టికెట్ పై పడింది. తన వద్ద తక్కువ డబ్బే ఉంది. సరే చాయ్ తాగడం పక్కన పెట్టి ఒక టికెట్ కొందాం అనుకున్నాడట. జస్మాయిల్ సంగ్ రూ. 6 పెట్టి ఒక లాటరీ టికెట్ కొన్నాడు. ఇంటికి తిరిగి వచ్చాడు. కొన్ని గంటలు గడిచిన తర్వాత ఆయనకు ఒక ఫోన్ వచ్చింది. 'మీరు కొన్న లాటరీకి బంపర్ ప్రైజ్ వచ్చింది' అని ఆ ఫోన్ సారాంశం. మొదట ఆయన నమ్మలేదట. మరోసారి రీకాల్ చేసి కన్ఫమ్ చేసుకున్న తర్వాత ఖుషీ అయ్యాడు. కనీసం లక్షాధికారి అయినా చాలని అనుకుటున్న ఆయన ఏకంగా కోటీశ్వరుడు అయ్యాడు. ఆయన లాటరీకి రూ. కోటి ప్రైజ్ మనీ గెలుచుకుంది. ఇంత డబ్బుతో ఏం చేస్తావని ఆయనను మీడియా అడగడంతో కుటుంబంతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటా అన్నారట. మొదట నాకున్న అప్పు రూ. 25 లక్షలు కడతానని, ఆయన తర్వాత నా భార్య విర్పాల్ కౌర్ తో మాట్లాడి పిల్లల భవిష్యత్ కు కొంచెం పక్కన పెడతానని చెప్పాడు. రోజు కూలి అయిన ఆయనకు కోటి రూపాయలు రావడంతో స్థానికులు కూడా సంతోషం వ్యక్తం చేశారు.

# పక్షులు ఎప్పుడూ 'వీ' ఆకారంలో ఎందుకు ఎగురుతాయి?



**హైదరాబాద్ పెన్ పవర్:** రోడ్డుపై వెళ్లే మనిషి కంటే అడవిలోని జంతువులు, ఆకాశంలోని పక్షలు అత్యంత క్రమశిక్షణతో, ఐక్యంగా ప్రయాణిస్తుంటాయని చెబుతారు. ఈ క్రమంలో ఆకాశంలోని పక్షులను పరిశీలిస్తే.. అవి గుంపులు గుంపులుగా ప్రయాణిస్తున్నప్పుడు ఎప్పుడూ ఇంగ్లిష్ అక్షరం "వీ" ఆకారంలోనే ఎగురుతూ కనిపిస్తాయి. ఆ దృశ్యం అత్యంత అద్భుతంగా కనిపిస్తుంది. అయితే పక్షులు ఇలా వీ ఆకారంలోనే ఎందుకు ప్రయాణిస్తాయి. అవును... ఆకాశంలో పక్షులు, ప్రధానంగా కాస్త లాంగ్ జర్నీ చేసే పక్షులు వీ అకారంలో కలిసి ప్రయాణిస్తాయనే సంగతి తెలిసిందే. అయితే.. అవి అలానే ఎందుకు ప్రయాణిస్తాయి.. ఒకదాని పక్కన ఒకటో, చీమల్లా ఒకదాని వెనుక ఒకటో కలిసి ఎందుకు వెళ్లవు అనేది ఆసక్తికర విషయం. దీనిపై ఆక్స్ ఫర్డ్ యూనివర్శిటీ, నాసా సంస్థల శాస్త్రవేత్తలు అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. ఇందులో భాగంగా... వీ ఆకారంలో ఎగరడం అనేది పక్షుల శక్తిని ఆదా చేయడంలో సహాయపడుతుందని.. ఇందులో ముందున్న పక్షి గాలి భారాన్ని ఎక్కువగా తీసుకుంటుండగా.. దాని వెనుక ఉన్న పక్షులు తమ నాయకుడి రెక్కల ద్వారా సృష్టించబడిన గాలి ప్రవాహాల పైకి ఎగురుతాయని.. ఈ పైకి కదిలే గాలి వెనకనున్న పక్షులకు అదనపు లిఫ్ట్ ను అందిస్తుందని.. దీంతో అవి తక్కువ శక్తితోనే ఎగరడాన్ని సులభతరం చేస్తుందని తెలిపారు! వాస్తవానికి వీ ఆకారంలో ముందు భాగంలో ఉండటం కష్టమైన పనే. అందువల్ల ఇక్కడే పక్షుల్లోని టీంవర్క్, కోఆర్డినేషన్ కనిపిస్తుంది. ఇందులో భాగంగా... ముందు భాగంలో ఉన్న పక్షి అలసిపోయినప్పుడు, అది వెనక్కి రాగా.. మరొక పక్షి ఆ వీ ఆకారానికి నాయకత్వం వహిస్తుంది. ఈ వ్యూహం మొత్తం సమూహంలో ఒక్క పక్షి ఒంటరిగా ఎగరగలిగే దానికంటే ఎక్కువ దూరం ఎగరడానికి సహకరిస్తుంది. యుఎస్ నేషనల్ ఆడుబన్ సొసైటీ ప్రకారం.. ఈ ఉమ్మడి పనితనం అనేది వెనుకంజలో ఉన్న పక్షుల ప్రయాణించే సామర్థ్యాన్ని 70% వరకు మెరుగుపరుస్తుంది. అయితే ఈ ప్రయాణం కేవలం శక్తిని ఆదా చేయడమే కాకుండా, పక్షులు ఒకదానితో ఒకటి దృశ్య సంబంధాన్ని కొనసాగించడానికి కూడా సహాయపడుతుంది. ప్రధానంగా... గుంపులు గుంపులుగా వేల కిలోమీటర్లు ప్రయాణించే వలస సమయంలో ఇది ఎంతగానో సహాయపడుతుంది. ఇలా వీ ఆకారంలో ఎగరడం వల్ల ప్రతి పక్షి, తన పక్కనున్న తోటి పక్షిని చూడటంతో పాటు సమూహ మార్గాన్ని అనుసరించడం, ఒకరినొకరు ఢీకొనకుండా చూసుకోవడాన్ని సులభతరం చేస్తుందని అంటున్నారు. అంటే... ఈ పక్షుల వీ ఆకార ప్రయాణం కేవలం తెలివిగా ఎగరడం మాత్రమే కాదు, సురక్షితంగా కూడా ఎగరడాన్ని సూచిస్తుందన్నమాట.

# ఢిల్లీకి తిరిగొచ్చేసిన ఇండిగో విమానం.. కారణం చెప్పిన ఎయిర్ లైన్స్!




**హైదరాబాద్ పెన్ పవర్:** రెండు రోజులుగా ఇండిగో విమానాలు వరుసగా వార్తల్లో నిలుస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా.. బుధవారం ఢిల్లీ నుండి గోవాకు వెళ్తున్న ఇండిగో విమానాన్ని సాంకేతిక లోపం గుర్తించిన తర్వాత ముంబైకి మళ్లించగా... తాజాగా ఢిల్లీ నుంచి ఇంఫాల్ కు బయలుదేరిన విమానం.. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే తిరిగి ఢిల్లీకి తిరిగి వచ్చేసింది. ఈ విషయాన్ని ఎయిర్ లైన్స్ ప్రకటనలో తెలిపింది.అవును... గురువారం ఇంఫాల్ కు బయలుదేరిన ఇండిగో విమానం సాంకేతిక సమస్య కారణంగా టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఢిల్లీకి తిరిగి రావాల్సి వచ్చింది. ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి ఇంఫాల్ కు బయలుదేరిన విమానం 6ఈ 5118.. ప్రయాణం ప్రారంభంలోనే సాంకేతిక లోపం ఎదుర్కొంది. దీంతో... ముందు జాగ్రత్త చర్యగా పైలట్లు విమానాన్ని తిరిగి ఢిల్లీలో ల్యాండ్ చేశారు.ఈ సందర్భంగా ఇండిగో సంస్థ ప్రతినిధి ఒకరు స్పందిస్తూ... 'ఢిల్లీ నుండి ఇంఫాల్ కు నడుస్తున్న 6ఈ 5118 విమానం టేకాఫ్ అయిన వెంటనే.. అందులో ఒక చిన్న సాంకేతిక లోపం గుర్తించబడింది. ముందుజాగ్రత్త చర్యగా, పైలట్లు వెనక్కి తిరిగి ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ చేయాలని నిర్ణయించుకున్నారు' అని తెలిపారు.
ఇదే సమయంలో... 'తప్పనిసరి విధానాలకు అనుగుణంగా, విమానం అవసరమైన తనిఖీలు నిర్వహించబడింది.. ఆ తర్వాత కొద్దిసేపటికే ప్రయాణాన్ని తిరిగి ప్రారంభించింది.. మా కస్టమర్లకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాము.. ఎప్పటిలాగే కస్టమర్లు, సిబ్బంది భద్రత మాకు అత్యంత ముఖ్యమైనది" అని పేర్కొన్నారు.కాగా... బుధవారం ఢిల్లీ నుండి గోవాకు వెళ్తున్న ఇండిగో విమానాన్ని సాంకేతిక లోపం గుర్తించిన తర్వాత ముంబైకి మళ్లించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా.. 6ఈ 6271 విమానం గోవాలోని మనోహర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండ్ కావాల్సి ఉండగా.. ముందు జాగ్రత్త చర్యగా ముంబైలోని ఛత్రపతి శివాజీ అంతర్జాతీయ విమానాశ్రయానికి మళ్లించారు.

## జగన్ దృష్టిలో ఆ రెండు పార్టీలూ ?



**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్ మనసులో ఉన్నది దాచుకోరు బయటకే చెప్పేస్తారు. ఆయన చాలా కాలంగా ఒక్కటే మాట అంటున్నారు. ఏపీలో ఏకైక ప్రతిక్షం ఉందని అది వైసీపీయే అని అంటున్నారు. తాజాగా మీడియా సమావేశంలో కూడా జగన్ అదే మాట అన్నారు. ఏపీలో వైసీపీయే ప్రజలలోకి వచ్చి పోరాటాలు చేయాలని అన్నారు. జనాలు కూడా కూటమి ప్రభుత్వం చేసే తప్పులను వైసీపీకే చెప్పుకుంటున్నారని తమకు అండగా నిలవాలని కోరుతున్నారని జగన్ అంటున్నారు.
కూటమిని నిలదీసేది ఎదిరించేది ఏకైక పార్టీ వైసీపీ మాత్రమే అని జగన్ క్లెయిం చేసుకుంటున్నారు. ఆయన వరకూ ఇది బాగానే ఉన్నా ఏపీలో ప్రతిపక్షంలో వేరే పార్టీలు లేవా ఉంటే అవి జగన్ దృష్టిలో పడలేదా అన్న చర్చ సాగుతోంది. ఏపీలో ఉభయ వామపక్షాలు ఉన్నాయి. సీపీఐ సీపీఎం తమ విధానంలో ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉన్నారు. వారు కూడా ఎన్నో ప్రజా పోరాటాలు చేస్తూనే ఉన్నారు.
స్మార్ట్ విద్యుత్ మీటర్లను బిగించవద్దని కోరినా ప్రజలకు పన్నుల వడ్డింపు వద్దని చెప్పినా వివిధ వర్గాలకు న్యాయం చేయాలని గొంతు ఎత్తినా వామపక్షాలు ముందు ఉంటున్నాయని అంటున్నారు. అంతే కాదు ఏపీలో కర్షక కార్మిక సమస్యలలతో పాటు ఉద్యోగ నిరుద్యోగ వర్గాల సమస్యలను సైతం వామపక్షాలు ప్రస్తావిస్తూ వస్తున్నాయి.మరి వామపక్షాలను జగన్ ఎందుకు పరిగణనలోకి తీసుకోవడం లేదు అన్న చర్చ వస్తోంది. సీపీఐ విషయానికి వస్తే వారు జగన్ ని బాబుని కలిపి విమర్శిస్తారు అందువల్ల పోనీ విరోధ భావం ఉండొచ్చు కానీ ప్రజా సమస్యల విషయంలో ఏక రూపంగా ఉండాల్సిన అవసరం లేదా అని అంటున్నారు. సీపీఎం అయితే జగన్ విషయం పెద్దగా మాట్లాడదు, పైగా నిర్మాణాత్మకమైన పోరాటాలు చేస్తుంది. మరి ఆ పార్టీ కూడా విపక్షంలో లేదా అన్న చర్చ సాగుతోంది.
ఇంకో వైపు చూస్తే కాంగ్రెస్ విపక్షంలోనే ఉంది. తన సొంత చెల్లెలు షర్మిల సారథ్యంలో కాంగ్రెస్ కొంత వరకూ వ్యక్తిగత అజెండా తీసుకున్నా కాంగ్రెస్ సిద్ధాంతాలు విషయంలో ఎవరికీ ఎలాంటి సందేహాలు అవసరం లేదని అంటున్నారు. జాతీయ స్థాయిలో ఇండియా కూటమికి పెద్దన్నగా ఉంటూ ఎన్డీయే ప్రభుత్వాన్ని గట్టిగా వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ ఏపీలో విపక్షంగా ఎందుకు కాలేకపోయింది అన్నదే వైసీపీ అధినాయకత్వం చెప్పాలని అంటున్నారు.వైసీపీ విషయం తీసుకుంటే ఒంటరిగా పోటీ చేయడానికే ఆ పార్టీ ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తుందని అంటున్నారు పొత్తులకు చూడదని చెబుతున్నారు. అందువల్ల వైసీపీ సోలో ఫైట్ చేయవచ్చు కాక ఏపీలో ఏకైక విపక్షం తామే అని చెప్పుకోవడం ఏమిటి అని అంటున్నారు. అయితే విపక్షంలో ఏకైక పెద్ద పక్షంగా వైసీపీ చెప్పుకోవచ్చు అంతే తప్ప తామే వన్ అండ్ ఓన్లీ అంటే ఎలా కుదురుతుందని అంటున్నారు. మరి జగన్ ఆలోచనల ప్రకారం చూస్తే కాంగ్రెస్ వామపక్షాలు కూడా కూటమిలో బయట మిత్రులు అన్న భావన ఏమైనా ఉందా అన్న చర్చ అయితే సాగుతోంది.

# వరల్డ్ నంబర్-1కు 'చెక్'.. భారత యువ కిరణం అద్భుత విజయం




**హైదరాబాద్ పెన్ పవర్:** మేథో క్రీడ చెస్ లో భారత విజయ బావుటా ఎగురవేస్తోంది.. విశ్వనాథన్ ఆనంద్ తో మొదలు తాజాగా తెలుగు మూలాలున్న గుకేశ్ దొమ్మరాజు వరకు విజయ పతాకాలు ఎగురవేశారు. తాజాగా లాస్ వెగాస్ లో మరో ఘన విజయం మన రికార్డులో చేరింది. రౌండ్ రాబిన్ పద్ధతిలో జరుగుతున్న ఈ టోర్నీలో నార్వే ఆటగాడు.. ప్రపంచ నంబర్ వన్ మాగ్నస్ కార్ల్ సన్ ను ప్రజ్ఞానంద మట్టికరిపించాడు. అతడిని టోర్నీ నుంచే ఇంటికి సాగనంపాడు. ఇది మొత్తం టోర్నీకే సంచలన ప్రదర్శన కావడం గమనార్హం.లాస్ వెగాస్ లో ప్రస్తుతం ఫ్రీ స్టైల్ చెస్ టోర్నీ జరుగుతోంది. ఈ టోర్నీ ఫేవరెట్ మాగ్నస్ కార్ల్ సన్. అయితే, అతడినే ప్రజ్ఞానంద మట్టికరిపిచాండు. టీనేజ్ ఇండియన్ గ్రాండ్ మాస్టర్ రమేష్ బాబు ప్రజ్ఞానంద.. ఈ ఏడాది వరుసగా అద్భుత విజయాలు సాధిస్తున్నాడు. వీటిలో కార్లసన్ పై తాజా గెలుపు మరింత విశిష్టమైనదే అని చెప్పాలి.ప్రజ్ఞానంద తాజా మ్యాచ్ లో కార్ల్ సన్ పై పూర్తి ఆధిపత్యం చూపాడు. ప్రపంచ నంబర్ వన్ ను ఓడించి క్వార్టర్స్ చేరాడు. ప్రత్యర్థి బలమైన ఆటగాడే అయినప్పటికీ.. ఎక్కడా ప్రజ్ఞానంద వెనకడుగు వేయలేదు.కార్ల్ సన్ పై ప్రజ్ఞానంద రికార్డు ఘనమైనదే. గతంలోనూ సంచలన విజయాలు సాధించిన చరిత్ర అతడికి ఉంది. ఇటీవల పారిస్ లో జరిగిన టోర్నీలో ప్రజ్ఞానందను 9వ స్థానంతో నిరాశపరిచాడు. ఈసారి మాత్రం అసలు అవకాశం లేకుండా దూసుకెళు న్నాడు.ప్రస్తుతం కార్ల్ సన్ ఉన్న ఫామ్ ప్రకారం చూస్తే ప్రజ్ఞానంద సాధించినది సూపర్ విజయమే అనాలి. ఎందుకంటే.. రెండు టోర్నీల్లో గెలిచి.. మరోదాంట్లో మూడో ప్లేస్ లో నిలిచాడు. చెస్ చరిత్రలోనే గొప్ప ఆటగాడిగా పేరొందిన అతడిని ప్రజ్ఞానంద గుక్కతిప్పుకోనీయలేదు. తెల్లపావులతో నాలుగో రౌండ్ లో ఆడిన ప్రజ్ఞానంద.. 39 ఎత్తుల్లో కార్ల్ సన్ ఆటకట్టించాడు.19 ఏళ్ల ప్రజ్ఞానంద..4.5 పాయింట్లతో సంయుక్తంగా టాప్ లో ఉన్నాడు. 8 మంది గ్రాండ్ మాస్టర్లతో రెండేసి గ్రూప్ లు టాప్ 4 స్థానం కోసం పోరాడుతున్నాయి.

# పాక్ కు ముచ్చెమటలు... బీఎల్ఏ దాడుల్లో 39 మంది జవాన్లు మృతి!



**హైదరాబాద్ పెన్ పవర్:** పాకిస్థాన్ కు బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) గ్యాప్ ఇవ్వడం లేదు. ఇందులో భాగంగా... గత రెండ్రోజుల్లో 39 మంది పాకిస్థాన్ సైనికులను మట్టుపెట్టినట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఈ విషయాన్ని ఆ సంస్థ ఓ సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. కలాత్ లో 27 మంది.. మరోచోట జరిపిన దాడుల్లో 12 మంది మృతి చెందినట్లు వెల్లడించింది.అవును... పాక్ సైన్యానికి బలోచ్ లిబరేషన్ ఆర్మీ ముచ్చెమటలు పట్టించేస్తోంది. ఇందులో భాగంగా.. కరాచీ నుంచి క్వెట్టాకు పాక్ దళాలను బస్సులో తరలిస్తుండగా.. బీఎల్ఏ కు చెందిన ఫతే స్క్వాడ్ కలాత్ లోని నిమ్రాగ్ క్రాస్ వద్ద ఆ బస్సును లక్ష్యంగా చేసుకొని దాడి చేసింది. ఇందులో 27 మంది సైనికులు చనిపోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.మరో ఘటనలో క్వెట్టాలోని హజార్ గంజ్ లో ఇంప్రొవైజ్డ్ ఎక్స్ ప్లోజివ్ డివైజ్ (ఐఈడీ) పేల్చి మరో ఇద్దరు సైనికులను హతమార్చినట్లు బీఎల్ఏ వెల్లడించింది. ఇదే సమయంలో... కలాత్ లోని ఖజినా ప్రాంతంలో మరో ఐఈడీ పేల్చి నలుగురు సైనికులను, గుజ్రోకొర్ ఏరియాలో దాడి చేసి మరో ఆరుగురు సైనికులను హత్య చేసినట్లు బీఎల్ఏ ప్రకటించింది.ఈ విధంగా వేర్వేరు చోట్ల దాడి చేసి 39 మంది పాక్ సైనికులను బలోచ్ లిబరేషన్ ఆర్మీ మట్టుబెట్టింది. వీరిలో మేజర్ సయిద్ రబ్ నవాజ్ తరీక్ కూడా ఉన్నట్లు తెలిపింది. ఇదే సమయంలో... పాక్ దాడుల్లో ముగ్గురు బీఎల్ఏ సభ్యులు చనిపోయినట్లు వచ్చిన వార్తలను ఖండించింది.
కాగా... ఈ ఏడాది జనవరి నుంచి జూన్ మధ్య బలోచ్ రెబల్స్ మొత్తం 286 దాడులు చేశారు. వీటిలో తొమ్మిది ప్రత్యేక ఆపరేషన్లు, మూడు ఆత్మాహుతి దాడులు కూడా ఉన్నాయి. బీఎల్ఏ చేసిన మొత్తం దాడుల్లో 697 మందికి పైగా చనిపోయారని నివేదికలు చెబుతున్నారు. ఈ క్రమంలో.. 290 మందిని అదుపులోకి తీసుకొన్నట్లు బీఎల్ఏ చెబుతోంది.
ఇదే సమయంలో... పాక్ కు చెందిన 133 వాహనాలను ధ్వంసం చేయడం, ఒక రైలును హైజాక్ చేయడం, 17 సైనిక స్థావరాలను దెబ్బతీయడంతో పాటు అదనంగా 115 కి పైగా ఆయుధ రకాలను, పెద్ద ఎత్తున మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు బీఎల్ఏ తెలిపింది. అదేవిధంగా... 45 వ్యూహాత్మక ప్రదేశాలను స్వాధీనం చేసుకున్నట్లు నివేదించబడింది.

**'ఆపరేషన్ బూమ్'!:**
మరోవైపు పాక్ ప్రభుత్వంపై అతిపెద్ద దాడిని బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ గత వారం ప్రారంభించింది. దీనికి 'ఆపరేషన్ బామ్' అనే పేరు పెట్టింది. ఇందులో భాగంగా.. బలోచిస్థాన్ ప్రావిన్స్ లోని పలు జిల్లాల్లో ప్రభుత్వ, సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తోంది. దశాబ్దాల నాటి పోరాటంలో కొత్త అధ్యాయం మొదలైందని ఈసందర్భంగా ఆ సంస్థ పేర్కొంది.

# నటి రన్యారావుకు షాక్.. ఏడాది పాటు జైల్లోనే



**హైదరాబాద్ పెన్ పవర్:** బంగారం అక్రమ రవాణా కేసులో కన్నడ నటి రన్యారావుకు ఏడాది జైలు శిక్ష పడింది. విదేశీ మారక ద్రవ్య పరిరక్షణ, స్మగ్లింగ్ కార్యకలాపాల నివారణ బోర్డు ఈ శిక్షను విధిస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ చేయడంతో ఈ పరిణామం దక్షిణ భారత సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

**దుబాయ్ నుంచి అక్రమ బంగారం తరలింపు**
2025 మార్చి మొదటి వారంలో రన్యారావు దుబాయ్ నుంచి బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నప్పుడు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడింది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు ఆమె నుంచి 14.3 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకుని, వెంటనే ఆమెను అరెస్టు చేశారు.

**సోదాల్లో బయటపడ్డ మిగతా ఆధారాలు**
రన్యారావు అరెస్టు తర్వాత, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఆమె నివాసాల్లో సోదాలు నిర్వహించారు. ఈ దర్యాప్తులో రూ.34.12 కోట్ల విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆస్తులు అక్రమ సంపాదనలో భాగమని అధికారులు గుర్తించారు.

**సహచర నిందితులపై కూడా శిక్ష**
ఈ కేసులో రన్యారావుతో పాటు తరుణ్ కొండారు రాజు, సాహిల్ జైన్ అనే ఇద్దరు వ్యక్తులు కీలకంగా సహకరించినట్లు విచారణలో తేలింది. వారిని కూడా అధికారులు అరెస్టు చేసి, న్యాయస్థానంలో హాజరుపరిచారు. చివరకు ముగ్గురినీ ఏడాది జైలు శిక్షకు గురిచేస్తూ COFEPOSA బోర్డు తీర్పు ఇచ్చింది.

**బెయిల్‌కు అవకాశం లేదు**
అక్రమ రవాణాకు సంబంధించిన బలమైన ఆధారాలు ఉన్న నేపథ్యంలో శిక్షా కాలంలో నిందితులు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం లేదని బోర్డు స్పష్టం చేసింది. వారిని ఏడాది పాటు జైలులోనే ఉంచాల్సి ఉంటుంది. ఈ కేసు సంబంధించి ప్రతి మూడు నెలలకోసారి విచారణ జరగనుంది. సినీ రంగానికి చెందిన ప్రముఖులపై ఇటువంటి కేసులు నమోదవడం, శిక్షలు పడడం భారత న్యాయవ్యవస్థ కఠినత్వాన్ని ప్రతిబింబిస్తోంది. రన్యారావు కేసు తదితర అక్రమ రవాణాలపై అధికార యంత్రాంగం మరింత కఠినంగా వ్యవహరిస్తుందని ఈ పరిణామాలు సూచిస్తున్నాయి.

# 2025లో ఉద్యోగాలు: ప్రతిభకు కేంద్రంగా మారుతున్న టాప్ 10 నాన్-మెట్రో భారతీయ నగరాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** దేశం శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో, ఉద్యోగావకాశాలు ఇక కేవలం మెట్రో నగరాలకే పరిమితం కావడం లేదు. ఇప్పుడు టైర్ 2, టైర్ 3 నగరాలు కూడా ఉద్యోగ అన్వేషకులకు కొత్త గమ్యస్థానాలుగా మారుతున్నాయి. ఇటీవలి లింక్డ్ ఇన్ Cities on the Rise 2025" నివేదిక ఈ మార్పును స్పష్టం చేస్తోంది. మౌలిక సదుపాయాల అభివృద్ధి, మెరుగైన కనెక్టివిటీ, కంపెనీల విస్తరణ వంటి అంశాలు ఈ నాన్-మెట్రో నగరాలను ప్రతిభకు, ఉద్యోగాలకు కేంద్రాలుగా మారుస్తున్నాయి.
2025లో ఉద్యోగావకాశాలు- ప్రతిభకు కేంద్రంగా మారుతున్న టాప్ 10 నాన్-మెట్రో నగరాల జాబితా:
**విశాఖపట్నం:** ఆంధ్రప్రదేశ్‌లోని ఈ తీర నగరం ఐటీ, ఫార్మా, డేటా సెంటర్లకు కేంద్రంగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రభుత్వ మౌలిక సదుపాయాల అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ కారణంగా విశాఖ పరిశ్రమల హబ్‌గా రూపుదిద్దుకుంటోంది.
రాజ్‌కోట్: గుజరాత్‌లోని రాజ్‌కోట్ ఇప్పుడు చిన్న - మధ్యతరహా పరిశ్రమలకు కేంద్రంగా మారుతోంది. గ్రీన్ అర్బన్ ప్లానింగ్‌ను లక్ష్యంగా చేసుకుని ఈ నగరం అభివృద్ధి చెందుతోంది.
**విజయవాడ:** సాంప్రదాయకంగా సాంస్కృతిక కేంద్రంగా గుర్తింపు పొందిన విజయవాడ ఇప్పుడు మెట్రో, ఎయిర్‌పోర్ట్ విస్తరణలతో పాటు, ఐటీ కంపెనీల పెట్టుబడులతో కొత్త ఉద్యోగ కేంద్రంగా ఎదుగుతోంది.
**నాసిక్:** "వైన్ క్యాపిటల్ ఆఫ్ ఇండియా"గా పేరున్న నాసిక్, ఐటీ, డేటా సంస్థలతో పాటు ఆటోమొబైల్ , డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతోంది.
రాయ్‌పూర్: "నయా రాయ్‌పూర్" అభియాన్ క్రింద విస్తృత మౌలిక సదుపాయాల అభివృద్ధి జరుగుతోంది. సెమీకండక్టర్లు, AI, ఫార్మా రంగాల్లో పెట్టుబడులతో రాయ్‌పూర్ నూతన టెక్నాలజీ హబ్‌గా మారుతోంది.
**రాంచీ:** జార?ండ్ రాజధాని రాంచీ ఇప్పుడు హొటళు ్ల, రిటైల్, స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు, రవాణా విస్తరణలతో ఉద్యోగాలకు కేంద్రంగా రూపుదిద్దుకుంటోంది.
**ఆగ్రా:** తాజ్‌మహల్ నగరం ఆగ్రా ఇప్పుడు "న్యూ ఆగ్రా ప్రాజెక్టు" ద్వారా భారీ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లను కలిగి ఉంది. ఇది వేలాది ఉద్యోగాలను సృష్టించనుంది.
**మదురై:** "టెంపుల్ సిటీ"గా పేరున్న మదురై ఇప్పుడు టెక్నాలజీ, వ్యవసాయ పరిశ్రమల పెట్టుబడులతో ఆధునిక మౌలిక సదుపాయాల ద్వారా ఉద్యోగ కేంద్రంగా అభివృద్ధి చెందుతోంది.
**వడోదర:** గుజరాత్‌లోని వడోదర నగర మౌలిక సదుపాయాలు, ఆరోగ్య రంగం, గృహ నిర్మాణం, రవాణా రంగాల అభివృద్ధి ద్వారా ఇది వేగంగా ఎదుగుతోంది.
**జోధ్‌పూర్:** "బ్లూ సిటీ"గా పేరున్న జోధ్‌పూర్ ఇప్పుడు స్టార్టప్‌లు, కొత్త కార్పొరేట్ కార్యాలయాలు, యువతకు అనుకూల జీవనశైలి కారణంగా కొత్త ఉద్యోగ కేంద్రంగా ఎదుగుతోంది.
ఈ అభివృద్ధి చెందుతున్న నగరాలు ఉద్యోగార్థులకే కాదు, పెట్టుబడిదారులకు కూడా అత్యుత్తమ అవకాశాలను అందిస్తున్నాయి. మీ ఊరు ఈ జాబితాలో ఉందా? లేకపోతే, త్వరలో ఉండే అవకాశం ఉందా? 2025కి ముందే మారుతున్న ఈ నగర దృశ్యం భారతదేశ ఉద్యోగ భవిష్యత్తును మరింత విశ్వస్థాయిలో నిలబెడుతుంది.

# విరాట్ మనసు మార్చుకుంటాడా? మళ్లీ ఎర్ర బంతితో ఆడతాడా?



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ కొన్ని రోజుల క్రితం టెస్టులకు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. ఇంగ్లాండ్ పర్యటనలో అత్యంత కీలకమవుతాడని భావించిన తరుణంలో కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించడంతో ఫ్యాన్స్, క్రికెట్ ప్రేమికులు తీవ్ర నిరాశకు గురయ్యారు. 36 ఏళ్ల వయసులోనూ ఫిట్‌గా ఉన్న కోహ్లీ ఎందుకు రిటైర్ అయ్యాడంటే ఇప్పటికీ సరైన సమాధానం దొరకట్లేదు. ఇదిలా ఉండగా.. కోహ్లీ తిరిగి వస్తే బాగుండు అనే మాటలు ఇప్పుడు వినిపిస్తున్నాయి. మరి కోహ్లీ వస్తాడా? తిరిగి టెస్టు క్రికెట్‌కు తనదైన పూర్వపు ఆకర్షణ తీసుకొస్తాడా?ఇంగ్లాండ్‌లో యువ భారత్ ఘోరంగా ఓడితే కెప్టెన్, సెలక్టర్లు అడిగితే అభిమానుల మద్దతుతో కోహ్లీ పునరాగమనం చేస్తాడని అనుకుంటున్నానని ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మైకెల్ క్లార్క్ అప్పట్లో పేర్కొన్నాడు. ఇప్పుడు టీమ్ ఇండియా ద పరిస్థితి చూస్తుంటే.. అలాంటి పరిస్థితి వచ్చేలా లేదు. ఎందుకంటే మన కుర్రాళ్లు బాగానే ఆడుతున్నారు. అయితే ఎక్కడో సీనియర్ల మార్గదర్శకత్వం అవసరం అని అనిపిస్తోంది. కీలక సమయంలో సీనియర్లు చెప్పే మాటలు కుర్రాళ్లకు ఊతమిస్తాయి. ఇప్పటి 'టీమ్ ఇండియాలో ఆ పరిస్థితి తిరిగి రావాలంటే కోహ్లీ తిరిగి రావాలి' అనే వాదన మొన్నటి లార్డ్స్ టెస్ట్ ఓటమి తర్వాత మొదలైంది.

ఇటు ఆట, అటు మాటలో కోహ్లీ ఫ్లేవర్ టీమ్ ఇండియాకు కలసి వచ్చే అంశమే. శుభ్‌మన్ గిల్ అండ్ కో. లార్డ్స్ టెస్ట్‌లో కాస్త చూపించినా ఆ వాడి సరిపోదు అని ఆఖరి రోజు ఇంగ్లాండ్ స్లెడ్జింగ్ చూస్తే అనిపించింది. ఇక ఆఖరి రోజు ఒత్తిడిని ఎదుర్కొని నిలబడటంలో మన బ్యాటర్లు చిత్తయ్యారు. కోహ్లీ లాంటి సీనియర్ ఉంటే ఆ రోజు ఫలితం మరోలా ఉండేదనే చర్చలూ నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో 'రిటైర్మెంట్‌పై వెనక్కి తగ్గడంలో తప్పు లేదు. ఈ సిరీస్‌లో కాకపోయినా తదుపరి సిరీస్‌లోనైనా కోహ్లీ తిరిగి రావాలి. అతని పునరాగమనం టీమ్‌ఇండియాకు పెద్ద బూస్ట్‌ను ఇస్తుంది' అని మాజీ క్రికెటర్ మదన్ లాల్ లాంటి సీనియర్ మాజీలు అంటున్నారు. ఇక కోహ్లీ, రోహిత్ లేని లోటు ఇంగ్లాండ్ టూర్‌లో కనిపిస్తోందని, కానీ అది వారి వ్యక్తిగత నిర్ణయమని బీసీసీఐ అధ్యక్షుడు రాజీవ్ శుక్లా కూడా అన్నారు. ఇదే సమయంలో టెన్నిస్ దిగ్గజం నొవాక్ జకోవిచ్ ప్రస్తావన కూడా వస్తోంది. 38 ఏళ్ల వయసులో జకోవిచ్ తన ఆటను కొనసాగిస్తూ గట్టి పోటీ ఇస్తుంటే.. 36 ఏళ్ల కోహ్లీ ఫిట్‌గా ఉన్నా టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించడం ఏంటని ఓ డిస్కషన్ మొదలైంది. తన కంటే రెండేళ్ల పెద్దవాడైన జకోవిచ్ కోర్టులో ఆడుతుంటే కోహ్లీ గ్యాలరీ కూర్చొని చూడటం అతని ఫ్యాన్స్‌కి కూడా రుచించలేదు. వాళ్ల ధర్మాగ్రహం మీమ్స్ రూపంలో సోషల్ మీడియాలో వెల్లువలా కనిపించింది. కోహ్లీ మాటల్లోనే చెప్పాలంటే.. క్రికెట్ కంటే టెన్నిస్‌లో ఒత్తిడి ఎక్కువ. మరి అంత ఒత్తిడి ఉన్న చోట జకోవిచ్ ఆడగా.. కోహ్లీ ఎందుకు ఆడకూడదు అనే వాదనలూ వినిపించాయి.

ఇలా ఏ కోణంలో చూసినా టీమ్ ఇండియాలోకి కోహ్లీ రావాల్సిన అవసరం, అనుకూల పరిస్థితులు బాగానే కనిపిస్తున్నాయి. ఎప్పుడో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన ధోనీ తన ఫ్రాంచైజీ చెన్నై సూపర్ కింగ్స్ కోసం 43 ఏళ్ల వయసులోనూ ఆడుతున్నాడు. మరి 36 ఏళ్ల కోహ్లీ టీమ్ ఇండియా కోసం టెస్టుల్లో అలా ముందుకొస్తే బాగుంటుంది. అయితే ఇక్కడ జరగాల్సిందల్లా కోహ్లీ తన మనసు మార్చుకోవడమే. ఆ పని చేస్తాడా? ప్రిన్స్ (గిల్)తో కలసి కింగ్‌లా జట్టుతో ముందుకు కదులుతాడా?

ఫైనల్‌గా ఓ మాట.. ఒలింపిక్స్ కోసం అవసరమైతే టీ20 రిటైర్మెంట్‌ను వెనక్కి తీసుకుంటా అన్న కోహ్లీ.. దేశం కోసం టెస్టుల్లోకి వస్తానంటే కాదనేదెవరు? ఆనందించనిది ఎవరు?

# అమ్మాయిల క్రికెట్లోనూ సింగిల్ హ్యాండ్ సిక్స్...

- పురుషుల క్రికెట్లో బాగా ఫేమస్ అయిన సింగిల్ హ్యాండ్ సిక్సులు
- ముఖ్యంగా పంత్ రాకతో ఈ తరహా సిక్సులు కామన్ గా మారిన వైనం
- తాజాగా ఇంగ్లండ్ పై ఒంటి చేత్తో సిక్స్ కొట్టిన టీమిండియా అమ్మాయి దీప్తి శర్మ



**హైదరాబాద్ పెన్ పవర్:** పురుషుల క్రికెట్లో సింగిల్ హ్యాండ్ తో సిక్సులు కొట్టడం అప్పుడప్పుడు చూస్తుంటాం. ముఖ్యంగా టీమిండియా వికెట్ కీపర్ బ్యాట్స్ మన్ రిషబ్ పంత్ ఇలాంటి షాట్లకు పెట్టింది పేరు. అయితే అమ్మాయిల క్రికెట్లోనూ ట్రెండ్ మారింది. టీమిండియా బ్యాట్స్ ఉమన్ దీప్తి శర్మ ఇంగ్లండ్ తో వన్డే మ్యాచ్ లో ఒంటి చేత్తో సిక్స్ కొట్టి ఔరా అనిపించింది. ఇంగ్లండ్ బౌలర్ బెల్ విసిరిన బంతిని మిడ్ వికెట్ మీదుగా సింగిల్ హ్యాండ్ తో కొట్టిన సిక్స్ అందరినీ అలరించింది. కామెంటేటర్లు సైతం "ఎక్స్ ట్రార్డనరీ షాట్" అంటూ కొనియాడారు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. కాగా, మ్యాచ్ అనంతరం దీప్తి శర్మ మాట్లాడుతూ... నెట్స్ లో ఇలాంటి షాట్లను బాగా ప్రాక్టీస్ చేశానని, రిషబ్ పంత్ ఆట చూసిన తర్వాతే ఇలాంటి షాట్లు కొట్టాలన్న ఆలోచన వచ్చిందని వెల్లడించింది.

# టీమిండియాకు బిగ్ రిలీఫ్.. నాలుగో టెస్టుకు వచ్చేస్తున్న బుమ్రా



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్ తో టెస్ట్ సిరీస్ లో భాగంగా టీమిండియా ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా నాలుగో టెస్ట్ ఆడడంపై సందేహాలు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ సిరీస్ కు ముందు పని భారం కారణంగా మూడు టెస్టులో ఆడగలను అని తెలియజేసిన బుమ్రా చివరి రెండు టెస్టుల్లో ఏ టెస్ట్ మ్యాచ్ ఆడతాడో క్లారిటీ లేదు. ఇప్పటికే ఆడిన మూడు టెస్టుల్లో బుమ్రా.. ఎడ్జ్ బాస్టన్ టెస్ట్ కు దూరమయ్యాడు. తొలి టెస్టుతో పాటు లార్డ్స్ టెస్టులో బరిలోకి దిగాడు. ఒకవేళ బుమ్రా నాలుగో టెస్టులో ఆడకపోతే టీమిండియా బౌలింగ్ బలహీనంగా మారుతుంది. అదే జరిగితే ఇప్పటికే 1-2 తో వెనకబడిన టీమిండియా మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కోల్పోయే ప్రమాదం ఉంది.

ఈ నేపథ్యంలో బుమ్రా గుడ్ న్యూస్ చెప్పినట్టు సమాచారం. నాలుగో టెస్టులో ఆడతానని కన్ఫర్మ్ చేసినట్టు రెవ్‌స్పోర్ట్జ్ నివేదించింది. త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. బుమ్రా రాకతో టీమిండియాకు బిగ్ రిలీఫ్ లభించింది. సిరీస్ ఆశలు సజీవంగా ఉండాలంటే మాంచెస్టర్ వేదికగా ఈ నెల 23 నుంచి జరగబోయే నాలుగో టెస్టులో గిల్ సేన తప్పకుండా విజయం సాధించాల్సిన పరిస్థితి. బుమ్రా రాక భారత జట్టులో ఆత్మ విశ్వాసాన్ని నింపనుంది. అదే సమయంలో మూడో టెస్టులో చేతి వేలికి గాయమైన రిషబ్ పంత్ బాగానే ఉన్నాడని టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కన్ఫర్మ్ చేశాడు. ఈ సిరీస్‌లో బుమ్రా ఇప్పటివరకు రెండు టెస్టులు ఆడాడు. లీడ్స్‌లో 43.4 ఓవర్లు బౌలింగ్ చేసి ఐదు వికెట్లు తీశాడు. బర్మింగ్‌హామ్‌లో రెస్ట్ తీసుకోగా.. అక్కడ సిరాజ్, ఆకాశ్ దీప్ అద్భుతంగా రాణించి ఇండియాకు విజయాన్ని అందించారు. లార్డ్స్‌లో మూడో టెస్టుకు తిరిగి వచ్చిన బుమ్రా 43 ఓవర్లు బౌలింగ్ చేసి ఏడు వికెట్లు పడగొట్టాడు. టీమ్ మేనేజ్‌మెంట్ తను ఎక్కువ స్పెల్స్ బౌలింగ్ చేయకుండా జాగ్రత్తపడుతోంది. ఓవరాల్ గా రెండు టెస్టుల్లో బుమ్రా 12 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. మూడో టెస్టు ముగిసిన తర్వాత చిన్న గ్యాప్ తీసుకున్న ఇండియా మాంచెస్టర్ మ్యాచ్ కోసం గురువారం బెకెన్‌హామ్ కౌంటీ గ్రౌండ్‌లో శిక్షణ ప్రారంభించింది.



మీనాక్షి చౌదరి సాఫ్ట్ బ్లూ టోన్స్‌లో శాంతియుత కొత్త చిత్రాన్ని పంచుకున్నారు

# సీనియర్ హీరోయిన్ల మధ్య పోటీ అస్సలు తగ్గట్లేదుగా!





నయనతార, త్రిష ఎప్పుడూ ఎక్కడా ఒకరి గురించి ఒకరు మాట్లాడింది లేదు, ఎక్కడా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంది లేదు కానీ వీరిద్దరి మధ్య మాత్రం మొదటి నుంచి చాలా గ్యాప్ ఉంది. వీరిద్దరి కెరీర్లు మొదలై చాలా కాలమవుతుంది. కానీ అప్పటికీ, ఇప్పటికీ ఎప్పటికీ వీరి మధ్య సయోధ్య మాత్రం కుదరడం లేదు. అప్పుడెప్పుడో 2008లో వచ్చిన కురువి సినిమాలో నయనతార చేయాల్సిన క్యారెక్టర్ ను త్రిష చేయడంతో ఈ సైలెంట్ వార్ మొదలైందని అందరూ అంటుంటారు. అప్పుడు మొదలైన ఈ సైలెంట్ వార్ ఇప్పటికీ ఆగడం లేదు. ఆర్జే బాలాజీ దర్శకత్వంలో తెరకెక్కిన మూకుతి అమ్మన్ సినిమాను త్రిష వదులుకున్నప్పుడు ఆ సినిమాను నయనతార చేసి దాన్ని సూపర్ హిట్ గా నిలిచేలా చేశారు. ఆ తర్వాత థగ్ లైఫ్ మూవీ ఆఫర్ ముందుగా నయనతార వద్దకు వెళ్లగా ఆమె దాన్ని రిజెక్ట్ చేశారని, ఆ తర్వాతే త్రిష లైన్ లోకి వచ్చిందని అంటారు. కానీ థగ్ లైఫ్ సినిమా బాక్సాఫీస్ వద్ద దారుణంగా ఫ్లాపైంది. అయితే ఇవన్నీ యాదృశ్చికాలే అయినా వీరు చేస్తున్న సినిమాలు, స్క్రిప్ట్ లు ఎప్పుడూ వారి చుట్టూనే తిరుగుతున్నట్టు అనిపిస్తుంది. ఇప్పటివరకు స్క్రిప్ట్‌ల విషయంలో చేతులు మారిన సినిమాలు ఇప్పుడు రెమ్యూనరేషన్ కారణంగా చేతుల మారేట్టు కనిపిస్తున్నాయి. అడివెల్లి రీమేక్ కోసం మేకర్స్ నయనతారను సంప్రదించగా ఆమె దాని కోసం రూ.15 కోట్లు అడిగారని సమాచారం. దీంతో ఇప్పుడు నిర్మాతలు త్రిషతో డిస్కషన్స్ చేస్తున్నారని అంటున్నారు. మరి ఈ ఇద్దరిలో అడివెల్లి రీమేక్ ఎవరితో ముందుకెళ్తుందో చూడాలి. ఇండస్ట్రీలో హీరోయిన్లంతా ఎంతో స్నేహంగా ఉంటూ ఉంటారు. అలాంటి ఇండస్ట్రీలో వీరిద్దరి మధ్య జరుగుతున్న విషయాలు ప్రత్యేకంగా నిలుస్తున్నాయి. ఈ ఇద్దరి మధ్య పోటీ ఉన్నప్పటికీ వాళ్లెప్పుడూ కెరీర్లో వెనక్కి తిరిగి చూసుకున్నది లేదు.



పాయల్ రాజ్‌పుత్ షేర్ చేసే ప్రతి ఫ్రేమ్‌లో చాలా అందంగా కనిపిస్తుంది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com